



ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| గురువారం, జనవరి 1, 2026 | సంపుటి - 22 | సంచిక 100 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


# ప్రజల పక్షాన.. ప్రగతి పథాన

## గెలిచిన వారే కాదు.. ఓడిన వారూ నా దృష్టిలో సర్పంచులే

- పాలేరు నియోజకవర్గ సర్పంచులకు మంత్రి పొంగులేటి ఆత్మీయ నీరాజనం
- రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు
- అధికారం పోయినా విర్రవీగితే విజ్ఞత నేర్పుతాం
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**"పాలేరు నియోజకవర్గంలో వెల్లువెత్తిన ప్రజా చైతన్యం స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించింది. ఈ విజయం అహంకారానికి తావు ఇవ్వకూడదు.. బాధ్యతను గుర్తు చేయాలి. గెలిచిన సర్పంచులు ప్రజల కష్టాల్లో తోడుండాలి. ఎన్నికల్లో గెలిచిన వారే కాదు, స్వల్ప తేడాతో ఓడిన వారు కూడా నా దృష్టిలో సర్పంచులే. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటించారు.**

**ఖమ్మం, డిసెంబర్31(నినాద):**

బుధవారం ఖమ్మం వైరా రోడ్డులోని ఎస్.ఆర్. గార్డెన్స్ లో పాలేరు నియోజకవర్గ నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల 'ఆత్మీయ సన్మాన సభ' అట్టహాసంగా జరిగింది. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులతో పాటు మిత్రపక్షాల నుంచి ఎన్నికైన వారికి మంత్రి పట్టు వస్త్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. – ఈ విజయం.. ప్రజా ప్రభుత్వానికి మద్దతుసభలో మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 134 పంచాయతీల్లో సుమారు 70 శాతం కాంగ్రెస్ మద్దతుదారులు జయకేతనం ఎగురవేయడం శుభపరిణామన్నారు. "మనలో మనకు ఉన్న చిన్నపాటి విభేదాల వల్ల కొన్ని చోట్ల ఇద్దరు ముగ్గురు

2

- "అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. ఏప్రిల్ నుంచి రెండో విడత మంజూరు"
- ప్రజా ప్రభుత్వం మాట ఇస్తే తప్పుదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి కల్లూరు మండలంలో రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

# రూ.713 కోట్లు

## • ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ • పెండింగ్ బిల్లుల విడుదల

**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం):**

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.



2

## సిందూర్‌తో దెబ్బతీసినా వెనక్కి తగ్గం: లష్కరే నేత

**లాహోర్,డిసెంబర్31(నినాదం):**



పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, పాక్ సైన్యంపై విరుచుకుపడిరది. పీఓకే, పాకిస్తాన్‌లోని ఇతర భాగాల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరాలు, వాటి ప్రధాన కార్యాలయాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో వందలాది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, భారత్ తమ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేసిందని లష్కరేతోయిబా(ఎల్ఇటి) అగ్ర నాయకుడు అంగీకరించాడు.

2

## ఇంటర్ మ్యాథ్స్‌లో ఇంటర్నల్స్

### వచ్చే ఏడాది నుంచి అమలుకు బోర్డు కసరత్తు



**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం):**

ఇంటర్మీడియెట్ మ్యాథమెటిక్స్ పరీక్షల విధానం, సిలబస్ లో ఇంటర్ బోర్డు భారీ మార్పులు చేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కొత్త లెక్క'లను అమలు చేయబోతోంది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఇది మారనుంది. సీబీఎస్ఈ తరహాలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి థియరీ పరీక్షను 60 మార్కులకు కుదించనున్నారు.

2

## ఆస్తుల కోసమే కెసిఆర్ కుటుంబంలో పంచాయితీ

- పదేండ్ల కాలంలో పనిచేయకుండా అప్పులు చేశారు
- ఎటిసి సెంటర్లకు మంత్రి వివేక్ శంకుస్థాపన

2



**యాదాద్రి, (నినాదం)**

ఆస్తుల కోసమే బిఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు.

## హైదరాబాద్ నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం

### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్

2

## వసతిగృహ విద్యార్థులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

- విద్యార్థుల భద్రత..సౌకర్యాలపై కట్టుబడి పనిచేస్తున్నం
- హస్టల్‌ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమిస్తాం
- విద్యా వైద్య రంగానికి ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**



వసతి గృహాల్లో విద్యార్థులను తమ పిల్లల్లాగా చూసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర షెడ్యూల్ కులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ సాధికారిక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఐడీఓసి కార్యాలయంలో భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, పోలీస్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఆర్సీఓలు, జిల్లా కో ఆర్డినేటర్లు, ఎస్సి కార్పొరేషన్ ఈడీలతో వసతి గృహాలు నిర్వహణ, సౌకర్యాలు, విద్యార్థులకు వైద్య పరీక్షలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వసతి గృహాల విద్యార్థుల భద్రత, విద్య, భోజనం, వైద్య సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందన్నారు.

▸▸తరువాయి 2లో..

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

2

ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటీఆర్ ఆవేదన

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### మానకొండూరులో కవిత నిరసన ప్రదర్శన



**హైదరాబాద్, డిసెంబర్31(నినాదం):**

తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, పింఛను, 250 గజాల స్థలం ఇస్తామని హామీలు ఇచ్చి నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో ఆమె నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులకు నివాస స్థలాలు ఇచ్చేవరకు తమ పోరాటం ఆగదని కవిత తెలిపారు.

▸▸తరువాయి 2లో..







## ఇంటర్ మ్యాథ్స్‌లో ఇంటర్నల్స్

మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్' కు కేటాయించనున్నారు. అంటే కాలేజీల చేతిలో ఈ 15 మార్కులు ఉండనున్నాయి. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్?లో మార్కులు వేస్తారు. దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు. కామర్స్ బ్యాక్ గ్రౌండ్ ఉండే ఎంఈసీ వాళ్లకు వారి సబ్జెక్టులకు ఉపయోగపడేలా మ్యాథ్స్ సిలబస్ ను రూపొందించనున్నారు. అలాగే, పరీక్షల విధానంతో పాటు సిలబస్ లోనూ మార్పులు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాథ్స్ బీలోనే ఎక్కువ మంది ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు.. మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

## సిందూర్‌తో దెబ్బతీసినా వెనక్కి తగ్గం: లష్కరే నేత

అయినప్పటికీ, భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరింపులకు పాల్పడ్డాడు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ సహాయకుడు, ఆ సంస్థ డిప్యూటీ చీఫ్, పహల్గామ్ దాడి సూత్రధారి అయిన సైఫుల్లా కసూరి భారత దాడులను ఒప్పుకున్నారు. పాక్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో కసూరీ ఈ వ్యాఖ్యలు చేశాడు. విద్వేషపూరిత ప్రసంగంలో.. 'మేము మా కాశ్మీర్ మిషన్ నుంచి ఎప్పటికీ వెనక్కి తగ్గము' అంటూ వ్యాఖ్యలు చేశారు. కాశ్మీర్, అమృత్సర్, హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, జునాగఢ్, మునావదర్‌లోని కొన్ని ప్రాంతాలు, హైదరాబాద్ దక్కన్, బెంగాల్ వంటి పాకిస్తాన్ ప్రాంతాలను తీసుకున్నారని అన్నాడు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

పార్టీ నుంచి బయటకు వచ్చిత తర్వాత కవిత మరింత దూకుడు పెంచారు. ప్రజల్లో తిరగాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని నిర్ణయించారు. అందుకే 'జనం బాట' పేరుతో పర్యటన ప్రారంభించి పలు జిల్లాలో పర్యటిస్తున్నారు. అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ రైతులు, మహిళలు, యువతతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు కవితపై బీఆర్ఎస్ పార్టీ నేతల విమర్శలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై కవిత స్పష్టమైన ప్రకటన చేయలేదు. మొత్తానికి 2025 సంవత్సరంలో బీఆర్ఎస్‌కు కవిత పెద్ద షాక్ ఇచ్చిందనే చెప్పుకోవచ్చు.

## ఆస్తుల కోసమే కెసిఆర్ కుటుంబంలో పంచాయితీ



అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఒక్క పైసా పని చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో నిర్మించతలపెట్టిన నూతన ఏటిసీకి ఆయన ఇవాళ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ సర్కార వ్యవస్థను నాశనం చేసిందని, ఇచ్చిన హామీలను కేసీఆర్ మర్చి పోయారని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్న మంత్రి యువతకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక నైపుణ్యం, శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.3,622 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఇందిరమ్మ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఇప్పుడు మళ్లీ కొనసాగిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరి కీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.యంగ్ ఇండియా స్కూల్స్ పేదలకు వరంగా మారాయని, ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి గుర్తు చేశారు. రాసున్న రోజుల్లో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు. విడుదల అవుతాయని యువతకు భరోసా ఇచ్చారు. ఇకపోతే త్వరలో మరిన్నీ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లు ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరులో ఐటీఐకు మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతంలో ఐటీఐ ఏర్పాటు కోసం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించడం కోసం ఏటీసీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు కట్టిస్తోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామెల్ రూ.3622 కోట్ల నిధులు తెచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల కోసం ఒక్క పైసా కూడా ఖర్చుచేయకుండా వ్యవస్థని నాశనం చేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అక్రమ ఆస్తుల కోసమే కేసీఆర్ కుటుంబ సభ్యులు కొట్లాడుకుంటున్నారని అన్నారు.

## హైదరాబాద్ నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం

### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్

**హైదరాబాద్, నినాదం:**

పరిశుభ్రతలో హైదరాబాద్ మహానగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో పనిచేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు పరిధి విస్తరించిన క్రమంలో 300 వార్డుల నుంచి రోజుకు 9 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు. చెత్త నిర్వహణకు కొత్త డంపింగ్ యార్డుల కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని వివరించారు. గ్రేటర్‌లో పారిశుద్ధ్యం సహా వివిధ అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలపై సమగ్ర వివరాలు వెల్లడిరచిన ఆర్వీ కర్ణన్.... వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది.. కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నట్టు గుర్తించామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్ను నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండిరగ్ లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని, హెచ్ సీటీ ప్రాజెక్టు కింద చేపట్టిన 32 ప్రాజెక్టులకు త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్వీ కర్ణన్ ప్రకటించారు.

## డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవు

### నగరంలో మొదలైన తనిఖీలు : సిపి

హైదరాబాద్, నినాదం:

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడిరచారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే ప్రక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడిరగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.


**గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్**

CIN: L99999TG1989PLC057289

రిజిస్టర్డ్ కార్యాలయం: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

30 జూన్, 2025తో త్రైమాసికపు ముగింపు కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశం

(ఇపిఎస్ కొరకు మినహాయింపు రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర | | | ఏకీకృత | | |
|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | సంవత్సర ముగింపు | త్రైమాసికపు ముగింపు | | సంవత్సర ముగింపు |
| | | 30-06-2025 | 30-06-2024 | 31-03-2025 | 30-06-2025 | 30-06-2024 | 31-03-2025 |
| | | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 7,658.34 | 11,940.77 | 44,992.45 | 7,658.34 | 11,940.77 | 44,992.45 |
| 2 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము, మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు) | (282.67) | (1,640.20) | (4,061.78) | (72.14) | (1,640.20) | 15,133.33 |
| 3 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | (282.67) | (1,640.20) | (6,879.61) | (58.33) | (1,285.69) | 12,389.21 |
| 4 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటముల తరువాత) | (282.67) | (1,640.20) | (6,879.61) | (58.33) | (1,285.69) | 12,389.21 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (287.25) | (1,538.40) | (7,361.60) | (79.15) | (1,394.98) | 11,862.56 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) గత సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా | | | (1,51,035.37) | | | (1,47,405.26) |
| 8 | షేర్ ప్రకారం ఆదాయం (రూ.2/- ఒక్కొక్కటి) (ఆపరేషన్లు కొనసాగించిననూ మరియు కొనసాగించకపోయిననూ) - బేసిక్ & డైల్యూటెడ్ | (0.15) | (0.88) | (3.68) | (0.03) | (0.69) | 6.62 |

గమనిక:

1. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 30 జూన్, 2025 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశంను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in. నందు కూడా లభ్యమగును. దిగువ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరఫున
సి.వి.రాయుడు
ఇండిపెండెంట్ డైరెక్టర్
DIN : 03536579

ప్రదేశం : హైదరాబాద్
తేది : 31-12-2025


# ప్రజల పక్షాన.. ప్రగతి పథాన!






రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని కీలక ప్రకటన చేశారు.

**మొదటిపేజీ తరువాయి**

పోటీ పడటంతో స్వల్ప తేడాతో సీట్లు చేజారాయి. అయినప్పటికీ, పదేళ్లు ఏలిన వారు నేడు వేళ్ల మీద లెక్కపెట్టే స్థాయికి పడిపోయారంటే ప్రజలు ఎవరి వైపు ఉన్నారో స్పష్టమైంది" అని విశ్లేషించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే తరహా మెరుగైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

– అభివృద్ధిలో కొత్త పుంతలు

"కేంద్రం సాయం లేకున్నా, రాష్ట్ర ప్రభుత్వమే రూ. 22,500 కోట్లతో ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోంది. పాలేరుకు తొలి విడతలో 3,500 ఇళ్లు కేటాయించాం. గత 20 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ రెండేళ్లలో ప్రతి గ్రామంలో కంటికి కట్టినట్లు చూపించాం. సీసీ రోడ్లు, డ్రైన్లు, బీటీ రోడ్లు, అగ్రికల్చర్ కనెక్షన్లతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదవాడి ప్రభుత్వంగా గుర్తింపు పొందాం" అని వివరించారు.

– విర్రవీగితే సహించేది లేదు

ప్రతిపక్షాల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "గత ప్రభుత్వం కేవలం మాటలతో, ఊహలతో కాలక్షేపం చేసింది. అధికారం పోయినా అహంకారం తగ్గని కొందరు నాయకులకు కాలమే బుద్ధి చెబుతుంది. మాది కక్షపూరిత ప్రభుత్వం కాదు.. కానీ విర్రవీగితే సహించేది లేదు" అని హెచ్చరించారు. నాయకులు ప్రజలకు దూరం కావొద్దని, ప్రభుత్వం చేస్తున్న పనులను గడప గడపకూ వివరించాలని దిశానిర్దేశం చేశారు. 2025లో తీపి జ్ఞాపకాలు చూశామని, 2026లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో మరిన్ని సంతోషాలు నిండాలని మంత్రి ఆకాంక్షించారు.

– ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ...

పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని సర్పంచులు నిలబెట్టుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి పొంగులేటితో కలిసి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

### "అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. ఏప్రిల్ నుంచి రెండో విడత మంజూరు"

"రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడి సొంతింటి కలను ఈ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కల్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలుగు ప్రధాన బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్తున్నామని వివరించారు. ఇప్పటికే తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, లబ్ధిదారులు నిర్మించుకునే ఇంటి స్థాయిని బట్టి ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తున్నామన్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని కీలక ప్రకటన చేశారు.

– గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే నారాయణపురం – పేరువంచ (రూ. 2 కోట్లు), నారాయణపురం– రామకృష్ణపురం (రూ. 4 కోట్లు), పేరువంచ – కుప్పనకుంట్ల (రూ. 7 కోట్లు), కొత్త నారాయణపురం – ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ (రూ. 2 కోట్లు) వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వంద శాతం ప్రతి పల్లెకు మౌలిక వసతులు కల్పించే వరకు విశ్రమించేది లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతన్నలకు రూ. 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేసి అండగా నిలిచామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు గురుకుల విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం పెంచి విద్యారంగానికి పెద్దపీట వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకుబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, తహసీల్దార్ సాంబశివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2025 సంవత్సరానికి శుభం కార్డు

### లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబై,డిసెంబర్31(నినాదం): గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 100 పాయిట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజుంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడిరది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడిరది సైన్సెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వొడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడిరది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

### ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటీఆర్ ఆవేదన

**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం):**

ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుందనడానికి ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండిరచారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

## వసతిగృహ విద్యార్థులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు



జిల్లాల వారీగా విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతం, అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాల కోసం స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపట్టాలని ఆదేశించారు. అనుమతి లేకుండా విద్యార్థులను బయటకు పంపకూడదని, వసతి గృహాల్లోకి బయటి వ్యక్తులు రానీయకూడదని స్పష్టం చేశారు. వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి గ్రీన్ ఛానల్ ఏర్పాటు ద్వారా ప్రతినెల వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ అధికారిని నియమించి విద్యార్థులతో మమేకమై డైట్, మెనూ, సంరక్షణ పాటించేలా చూడాలని సూచించారు. ప్రతి హాస్టల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని, షీ–టీమ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వసతి గృహాల అభివృద్ధికి ఎస్ డి ఎఫ్ నుంచి రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలపై శాఖల అధికారులు నివేదికలు అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని, ఏజెన్సీ ద్వారా సెక్యూరిటీ సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాస్మెటిక్, డైట్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని, విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరిస్, సత్య శారద, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, ఐటిడిఎ పీఓ చిత్రామిశ్రా, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , ఎస్సి అభివృద్ధి శాఖ అదనపు డైరెక్టర్ సి శ్రీధర్, ఎస్సి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ హన్మంతు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ పోశం, మంత్రి ఓఎస్డీ విజయ్ కుమార్, పిఆర్వో అమృత్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వసతిగృహ విద్యార్థులతో మంత్రి ముఖాముఖి

జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఇటీవల జరిగిన ఘటనకు సంబంధించి మంత్రి ఆరా తీశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇకపై ఇలాంటి ఘటనలు ఎట్టి పరిస్థితిలో చోటు చేసుకోవద్దని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలని ఆయన ప్రత్యేకంగా కొంతమంది విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు పలు అంశాలను స్నేహ పూర్వకంగా మంత్రికి తెలిపారు. వసతిగృహంలో ప్రత్యేకంగా విద్యార్థుల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీకి సూచించారు. అలాగే బయటి వ్యక్తులు ఎవరు లోపలికి ప్రవేశించకుండా బందోబస్తుని పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధనకు పకడ్బంది పర్యవేక్షణ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో వంట సిబ్బంది సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల భద్రత విద్య నాణ్యమైన ఆహారం ఆరోగ్యం, అకౌంటబిలిటీ ఈ ఐదు అంశాలు పై అధికారులు దృష్టి సారించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు.

## నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలతో ముందుకు సాగాలి

**జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**
**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**



మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్, డిసెంబర్ 31 ( నినాదం): నూతన సంవత్సరంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం - 2026 లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, మంచి ఆశయాలతో ముందుకెళ్లాలని సూచించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితానికి వారి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకువస్తుందని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఉన్నత ఆశయాలను ఏర్పరుచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో ఎల్లవేళలా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ, కలెక్టర్ మను చౌదరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కోదాడలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్ఆర్ఎస్ అకాడమీ

**అకాడమీ తరుపున స్కూల్ స్థాపించడం అభినందనీయం**
**సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ**





కోదాడ/నినాదం: ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సు కీలకమని, ఆ సమయంలో విద్యార్థులు పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సి బీ ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎన్ ఆర్ ఎస్ ఐ ఐ టీ మెడికల్ అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కోదాడ వంటి పట్టణ ప్రాంతాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించి, వారిని జాతీయ స్థాయి ర్యాంకర్లుగా తయారుచేస్తున్న ఎన్ ఆర్ ఎస్ అకాడమీ కృషి అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ రూరల్ ప్రాంత విద్యార్థులు సరైన ఫౌండేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్ లేక ఇంటర్మీడియట్ లో రాణించలేక పోతున్నారన్నారు. దీనిని అధిగమించేందుకు వచ్చే విద్యా సంవత్సరంలో ఎన్ ఆర్ ఎస్ ఫౌండేషన్ స్కూల్ స్థాపించడం హర్షణీయమన్నారు. 8వ తరగతి నుండి ఐఐటీ, నీట్ లకు ఫౌండేషన్ క్లాసులు నిర్వహించి విద్యార్థులను జాతీయ స్థాయి ర్యాంకర్లుగా మార్చేందుకు, వారు జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు తాము చదువుతున్న విద్యా సంస్థ కు అతిథిగా వెళ్లేంత గొప్ప విషయమని, దానిని విద్యార్థులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ సంస్థ ఆవిర్భావం, దానికి గల కారణాలు, సంస్థ లక్ష్యాల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన తాను సరైన ఫౌండేషన్ లేక పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ఈ అకాడమీ ఏర్పాటు చేశామని, అదే విధంగా స్కూల్ ను స్థాపిస్తున్నట్లు తెలిపారు. తమ లక్ష్యాలు సాధించేందుకు తమకు సహకరిస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, లెక్చరర్లు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా స్థాపించే ఎన్ ఆర్ ఎస్ స్కూల్ లోగో ను లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అడ్వైజర్ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, అకాడమీ కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు,అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ), వైస్ ప్రిన్సిపాల్ పీ . నాగేశ్వర రావు(పీ ఎన్ ఆర్), ఏ వో లు మౌనిక, పీ ఆర్ వో మల్లికార్జున్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టాలి



**పాలేరు డిసెంబర్ 31 ( నినాదం) :** గ్రామ పంచాయతీ లో అభివ ృద్ధి పనులు చేపట్టాలని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి సూచించారు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ ను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించాల్సిన అభివ ృద్ధి పనుల పై చర్చ చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు.గ్రామంలో ప్రజలు ఎదుర్కుంటున్న అత్యవసర పనులను శర వేగంగా చేపట్టి.పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమైనప్పటకీ పనులు ఆపకుండా పూర్తి చేసేందుకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.సైడ్ డ్రైయిన్స్ క్లీనింగ్,దోమల నివారణ కు పాగింగ్,వన నర్సరీ ఏర్పాటు,తాగునీటి సరఫరా కు ఇబ్బంది లేకుండా పనులు చేపడతామని అన్నారు.ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి.రాధాక ృష?,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఖ



రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి గారిని కలిసిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి అనంతరం వారిని తుప్రా ఖుర్దు గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించా లని కోరడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించిన ఆయన అతి త్వరలో తుప్రా ఖుర్దు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు రేనట్ల రాజుగారు. మరియు తుప్రా ఖుర్దు గ్రామ యువకులు చిటికల యాదగిరి, రాఘవేందర్, హరికృష్ణ, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు. యువ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం డిసెంబర్ 31 (నినాదం)

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేది: 31.10.2019 | డిమాండ్ నోటీసు తేది: 10.10.2025 |
|---|---|---|
| **(1) పీరంపల్లి అంజయ్య, తండ్రి పీరంపల్లి పాపయ్య,** వయస్సు 57 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 14-79, బ్రాహ్మన్ వీధి, కొస్గి (గ్రా॥ & మం॥), నారాయణపేట (జిల్లా), పిన్‌కోడ్: 509339, ఫోన్ నెం. 9848653485 **(రుణగ్రహీత అయిన పీరంపల్లి అంజయ్య మరణించినందున అతని చట్టబద్ధ వారసులు అనగా భార్యను ఈ నోటీసులో భాగంగా చేర్చడమైనది). (2) తుప్పల్లి ఆంజేయులు, తండ్రి తుప్పల్లి పెద్ద హనుమంతు,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 4-3-13, తూర్పు కమాన్, రాంనగర్, మహబూబ్‌నగర్ (మం॥ & జిల్లా), పిన్‌కోడ్: 509001, ఫోన్ నెం. 9948150686. **(3) పీరంపల్లి విజయలక్ష్మి, భర్త పీరంపల్లి అంజయ్య,** వయస్సు: 65 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 14-79, బ్రాహ్మన్ వీధి, కొస్గి (గ్రా॥ & మం॥), నారాయణపేట (జిల్లా), పిన్‌కోడ్: 509339, ఫోన్ నెం. 7702899899 **(పీరంపల్లి అంజయ్య పేరున మరణించిన రుణగ్రహీత యొక్క హామీదారు మరియు చట్టబద్ధ వారసుడు)** ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 38,00,995/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

**MHBNRTF1801080002 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "ఏ", షెడ్యుల్-1: పీరంపల్లి అంజయ్య** పేరున ఉన్న ఆస్తి, మహబూబ్‌నగర్ జిల్లా, కొస్గి గ్రా॥ & మం॥, బస్టాండ్ దగ్గర, సర్వే నెం. 1665 లో 199.99 చ॥గ॥లు దానికి సమానమైన 167.03 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 26, బిల్టప్ ఏరియా 1798 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల వాణిజ్య షాపు నెం. 1-104 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** మోహన్ రెడ్డి యొక్క ఖాళీ స్థలం, **పడమర వైపు:** రోడ్డు, **ఉత్తరం వైపు:** రోడ్డు, **దక్షిణం వైపు:** మోహన్ రెడ్డి యొక్క షాపు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 29.12.2025 — అధీకృత అధికారి
ప్రదేశం: నారాయణపేట — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## HFS | Hiranandani Financial Services

### హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021,
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076,
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. 022- 25763623. CIN No.: U65999MH2017PTC291060

### స్వాధీనతా ప్రకటన

రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు) అనుబంధం-IV

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకముందు "HFS" గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత (లు)/ హామీదారు(లు)లను నోటీసు నందు తెలియజేయబడిన బకాయి మొత్తమును నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. కాని సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (8) క్రింద నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒకవేళ జరిపినట్లయితే HFS వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు / చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీసు & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | **కస్టమర్ ఐడి 58428 క్రింద రుణ మంజూరు LAN: 4375062101018309 1. వట్టే శ్రీనివాస్ (రుణగ్రహీత) 2. వట్టే గౌతమి (సహ-రుణగ్రహీత) 3. వట్టే లక్ష్మి (సహ-రుణగ్రహీత) చిరునామా క్ర.సం. 1, 2 & 3 కొరకు:** ఇ.నెం. 3- 6- 393, కృష్ణా నగర్, ఎల్ బి నగర్, సాయి ఫంక్షన్ హాల్ దగ్గర, ఎల్‌బి నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ - 500074. | తెలంగాణ రాష్ట్రం, జిహెచ్ఎంసి ఎల్‌బినగర్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, బహదూర్‌గుడ గ్రామం, శ్రీకృష్ణ నగర్ వద్ద గల సాయి ఫంక్షన్‌హాల్ వద్ద సర్వే నెం. 49/ఎలో ప్లాట్ నెం. 30 దక్షిణ భాగము, ఎసిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లో 300 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి, 79.17 చ.గ.లు లేదా 66.19 చ.మీ.ల విస్తీర్ణము ఇ.నెం. 3-6-393 (పిటిఐ నెం. 1030304776) గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 30 మధ్య భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం. 28, **తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 29. భూమికి కల్పబడిన లేదా భూమికి కల్పబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడిన దానిపై ప్రస్తుత మరియు భవిష్యత్‌లో ఉంటే నిర్మాణాలతో పాటు. | **24.10.2025 రూ. 20,00,946/- (రూపాయలు ఇరవై లక్షల తొమ్మిది వందల నలభై ఆరు మాత్రమే)** | 30.12.2025 |
| 2. | **కస్టమర్ ఐడి 29653 క్రింద రుణ మంజూరు LAN: 4375062101008638 1. ప్రిన్స్ డ్రెస్ ప్యాలెస్ (రుణగ్రహీత) 2. మహేశ్వరి వడ్డే (సహ-రుణగ్రహీత) 3. వినోద్‌కుమార్ రెడ్డబోయిన (సహ-రుణగ్రహీత) చిరునామా క్ర.సం. 1 కొరకు:** షాప్ నెం 17 18 18ఎ, 10-5-2/1/8, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500028. **చిరునామా క్ర.సం. 2 కొరకు:** ఇంటి నెం. 10-3-828 295/ 2ఆర్‌టి, ఎఫ్- 505 సత్య రెసిడెన్సీ, విజయ నగర్, హైదరాబాద్, ఎన్ఎండిసి మాసబ్ ట్యాంక్ దగ్గర, తెలంగాణ, ఇండియా- 500057. **చిరునామా క్ర.సం. 3 కొరకు:** ఇ.నెం. 10-3-828 295/ 2ఆర్‌టి, ఎఫ్- 505 సత్య రెసిడెన్సీ, విజయ నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500057. | తెలంగాణ, హైదరాబాద్, మాసబ్ ట్యాంక్‌లో సర్వే నెం. 27 మరియు 27/1లో ఉన్న, మహేశ్వరి కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని షాప్ నెం. 17, 18 & 18ఎ (3 షాపులతో కూడినది), దీనికి ప్రత్యేక జి.హెచ్.ఎం.సి. నెం. 10-5-2/1/8/ఎ/17 18/18/ఎ (పిటిఐఎన్ నెం. 1121000282) ఉంది, దీని విస్తీర్ణం 1000 చదరపు అడుగులు, మరియు దామాషాలో ఉన్న 30 చదరపు గజాల విస్తీర్ణము అవిభాజ్య భూమితో సహా మొత్తం ఆస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** షాప్ నెం. 19, **దక్షిణం:** షాప్ నెం. 16, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశము. భూమికి కల్పబడిన లేదా భూమికి కల్పబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడిన దానిపై ప్రస్తుత మరియు భవిష్యత్‌లో ఉంటే నిర్మాణాలతో పాటు. | **16.10.2025 రూ. 30,13,562/- (రూపాయలు ముప్పై లక్షల పదమూడు వేల ఐదు వందల అరవై రెండు మాత్రమే)** | 31.12.2025 |

ప్రదేశం: రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ — సం/-
తేది: 01.01.2026 — హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

## గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289

రిజిస్టర్డ్ కార్యాలయం: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

30 సెప్టెంబర్, 2025తో త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశం (ఇపిఎస్ కొరకు మినహాయింపు రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 30-09-2025 ఆడిట్ కానివి | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 30-09-2024 ఆడిట్ కానివి | స్వతంత్ర: అర్ధ సం॥ర ముగింపు 30-09-2025 ఆడిట్ కానివి | స్వతంత్ర: అర్ధ సం॥ర ముగింపు 30-09-2024 ఆడిట్ కానివి | స్వతంత్ర: సంవత్సర ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 30-09-2025 ఆడిట్ కానివి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 30-09-2024 ఆడిట్ కానివి | ఏకీకృత: అర్ధ సం॥ర ముగింపు 30-09-2025 ఆడిట్ కానివి | ఏకీకృత: అర్ధ సం॥ర ముగింపు 30-09-2024 ఆడిట్ కానివి | ఏకీకృత: సంవత్సర ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 7,312.66 | 10,255.15 | 14,971.00 | 22,195.92 | 44,992.45 | 7,312.66 | 10,255.15 | 14,971.00 | 22,195.92 | 44,992.45 |
| 2 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము, మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు) | (669.88) | 648.50 | (954.69) | (991.70) | (4,061.78) | (317.74) | 648.50 | (389.88) | (991.70) | 15,133.33 |
| 3 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | (669.88) | (1,838.90) | (954.69) | (3,479.10) | (6,879.61) | (337.69) | (1,997.48) | (396.02) | (3,283.17) | 12,389.21 |
| 4 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటముల తరువాత) | (669.88) | (1,838.90) | (954.69) | (3,479.10) | (6,879.61) | (337.69) | (1,997.48) | (396.02) | (3,283.17) | 12,389.10 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | 385.07 | (2,122.45) | 95.68 | (3,640.85) | (7,361.60) | (358.57) | (2,106.78) | (437.72) | (3,501.76) | 11,862.45 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) గత సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా | | | | | (151,035.37) | | | | | (147,405.26) |
| 8 | షేర్ ప్రకారం ఆదాయం (రూ. 2/- ఒక్కొక్కటి) (ఆపరేషన్లు కొనసాగించిననూ మరియు కొనసాగించకపోయిననూ) - బేసిక్ & డైల్యూటెడ్ | (0.36) | (0.98) | (0.51) | (1.86) | (3.68) | (0.18) | (1.07) | (0.21) | (1.75) | 6.62 |

గమనిక:
1. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 30 సెప్టెంబర్, 2025 నాటి త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశంను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in. నందు కూడా లభ్యమగును. దిగువ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరపున
సి.వి.రాయుడు
ఇండిపెండెంట్ డైరెక్టర్
DIN : 03536579

ప్రదేశం : హైదరాబాద్
తేది : 31-12-2025

## ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

ఈక్వినాక్స్, ఫీనిక్స్-టవర్ 3, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ - 500081

### సవరణ

**31.12.2025** తేదీన ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మరియు నినాదం (హైదరాబాద్) పత్రికల్లో ప్రచురించిన మా సేల్ నోటీసును పరిశీలించగలరు. శ్రీ ఉప్పల్ శ్రీనివాస్ గారికి సంబంధించిన విషయమై క్రింది సవరణలను గమనించగలరు:
**బిడ్ / బయానా దాఖలుకు ఆఖరి తేది: 30.01.2026 (02.02.2026 బదులుగా)**
**తనిఖీ తేది: 29.01.2026 (03.02.2026 బదులుగా)**
సేల్ నోటీసులో పేర్కొన్న ఇతర అన్ని నిబంధనలు మరియు షరతులు యథాతథంగా కొనసాగుతాయి.
ప్రదేశము: మెదక్, తెలంగాణ — సం/- అధీకృత అధికారి
తేది: 29.12.2025 — ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **29.12.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) గద్దం రాఘవేందర్, తండ్రి గద్దం మల్లయ్య,** వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 2-5, పాలెం, బిజినేపల్లి (మం॥), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్: 509203, ఫోన్ నెం. 7013130712. **(2) గద్దం పద్మ, భర్త గద్దం మల్లయ్య,** వయస్సు 60 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 2-5, పాలెం, బిజినేపల్లి (మం॥), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్: 509203, ఫోన్ నెం. 8790536574. **(3) గద్దం వీరేశం, తండ్రి గద్దం ఎల్లప్ప,** వయస్సు 52 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 2-99/4, క్రిస్టియన్‌పల్లి, మహబూబ్‌నగర్ (మం॥ & జిల్లా), పిన్‌కోడ్: 509001, ఫోన్ నెం. 9490333101. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 50,20,472.85 (రూపాయలు యాభై లక్షల ఇరవై వేల నాలుగు వందల డెబ్బై రెండు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) |

**WANAPTF1903220002 - స్థిరాస్తి యొక్క వివరణ: గద్దం పద్మ** పేరున ఉన్న ఆస్తి, మహబూబ్‌నగర్ జిల్లా, నాగర్‌కర్నూల్ సబ్ జిల్లా, బిజినేపల్లి మం॥, గ్రామపంచాయతీ మరియు పాలెం గ్రామ ఖాతాలు, గ్రామకంఠం, ఇంటి నెం. 2-5, 1170 చ॥అ॥ల విస్తీర్ణము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర వైపు:** బి. జగన్ మోహన్ యొక్క ఖాళీ స్థలం, **ఉత్తరం** దశరథం యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం వైపు:** భీమయ్య యొక్క ఇల్లు. ఈ స్థలంలోని కొలతలు తూర్పు నుండి పడమరకు 65 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణంకు 18 అడుగులు, మొత్తం 1170 చ॥అ॥లు లేదా 130 చ॥గ॥ల విస్తీర్ణములో అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో సహా నిర్మించిన ఆర్‌సిసి భవనము.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: నాగర్‌కర్నూల్ — సం/- అధీకృత అధికారి
తేది: 30-12-2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **29.12.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) కుర్వ కట్టె పరుశురాములు, తండ్రి కుర్వ కట్టె మల్లేష్,** వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: ఇంటి నెం. 4-131/1, మంగనూర్, బిజినపల్లి (మం॥), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్: 509203, ఫోన్ నెం. 9177956032. **(2) కుర్వ కట్టె భాగ్యమ్మ, భర్త కుర్వ కట్టె పరుశురాములు,** వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 4-131/1, మంగనూర్, బిజినపల్లి (మం॥), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్: 509203, ఫోన్ నెం. 8096618688. **(3) పెద్ద బాల నాగయ్య, తండ్రి పెద్ద బాల కృష్ణయ్య,** వయస్సు 53 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: ఇంటి నెం. 6-33, మంగనూర్, బిజినపల్లి (మం॥), నాగర్‌కర్నూల్ (జిల్లా), పిన్‌కోడ్: 509203, ఫోన్ నెం. 8096030182. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 34,63,430/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై మూడు వేల నాలుగు వందల ముప్పై మాత్రమే) |

**MHBNRTF1902230003 - స్థిరాస్తి యొక్క వివరణ: కురువ కట్టె పరుశురాములు** పేరున ఉన్న ఆస్తి, నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినపల్లి మం॥, లట్టుపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 101 లో ఎ. 3-28 గుంటల విస్తీర్ణముతో నిర్మించబడిన పౌల్ట్రీ షెడ్ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** లట్టుపల్లికి దారితీసే రోడ్డు, **పడమర వైపు:** చాకలి కొండయ్య యొక్క భూమి, **ఉత్తరం వైపు:** హరిజన్ వెంకటయ్య మరియు కొండయ్యల యొక్క భూమి, **దక్షిణం వైపు:** బి. నరసింహా యొక్క భూమి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: నాగర్‌కర్నూల్ — సం/- అధీకృత అధికారి
తేది: 30-12-2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## यूनियन बैंक Union Bank of India

**జడ్చర్ల బ్రాంచ్ (SOL ID: 34620) - మహబూబ్‌నగర్ రీజియన్,**
ఫోన్: 9160777135,
ఇ-మెయిల్ ఐడి: ubin0534625@unionbankofindia.Bank

Ref: 34620/SARFAESIA/Demand Notice/203839226/2025-26 — Date: 29.11.2025

### సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

**దిగువవారికి: 1. దరఖాస్తుదారు:** శ్రీ ఎ నర్సింహులు, తండ్రి శ్రీ ఎ. నాగయ్య, **చిరునామా:** ఇంటి నెం. 5/11/133, పాత పాలమూర్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా-509001, తెలంగాణ, మొబైల్: 9177380068. **చిరునామా-2:** ప్లాట్ నెం. 99, సర్వే నెంలు. 186/ఎఎ, 188/ఎ, 188/ఎఎ, 187, 191 & 191/ఎ, క్రిస్టియన్‌పల్లి, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా-509001, తెలంగాణ, మొబైల్: 9177380068. **2. సహ-దరఖాస్తుదారు:** శ్రీమతి ఎ. యాదమ్మ, భర్త ఎ. నర్సిమ్హులు, **చిరునామా-1:** ఇంటి నెం. 5/11/133, పాత పాలమూర్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా-509001, తెలంగాణ, మొబైల్: 9177380068. **చిరునామా-2:** ప్లాట్ నెం. 99, సర్వే నెంలు. 186/ఎఎ, 188/ఎ, 188/ఎఎ, 187, 191 & 191/ఎ, క్రిస్టియన్‌పల్లి, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా-509001, తెలంగాణ, మొబైల్: 9177380068.
**సర్/మేడమ్,**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
మీరు మా **34620-జడ్చర్ల బ్రాంచ్** నుండి ఈ క్రింది క్రెడిట్ సదుపాయములు పొందారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నీషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా **29.11.2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం **తేది: 29.11.2025** నాటికి **రూ. 1,11,030.21 పైసలు (రూపాయలు ఒక లక్ష పదకొండు వేల ముప్పై మరియు పైసలు ఇరవై ఒక్కటి మాత్రమే) + వడ్డీ +** ఈ తేదీ వరకు చార్జీలు అదనము.
పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీరు బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | పథకం | ఖాతా నెం. | పరిమితి | ఎన్‌పిఏ తేది అనగా 29.11.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | TLU15 | 346206650013177 | రూ. 6,00,000/- | రూ. 1,11,030.21 + ఈ తేదీ వరకు వడ్డీ మరియు ఇతర చార్జీలు |
| | | | మొత్తం | రూ. 1,11,030.21 + ఈ తేదీ వరకు వడ్డీ మరియు ఇతర చార్జీలు |

బ్యాంకుకు చెల్లించవలసిన లేదా భవిష్యత్తులో చెల్లించవలసిన బకాయిల చెల్లింపు హామీగా మీరు **15.03.2019**న పత్రాలను అమలు చేశారు మరియు మీలోని నెం. 2 వారు క్రింద వివరించిన స్థిరాస్తిపై మా బ్యాంకుకు అనుకూలంగా తాకట్టును సృష్టించారు.
**దిగువ వివరించిన తనఖాపెట్టిన ఆస్తి వివరణ:**
మీలోని నెం. 2కు చెందిన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6538/2007, తేది: 13.08.2007 ప్రకారం ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ (ఆర్.ఓ) వద్ద రిజిస్టర్డ్ చేయబడి, తెలంగాణ-509001, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, క్రిస్టియన్‌పల్లి, సర్వే నెంలు. 186/ఎఎ, 188/ఎ, 188/ఎఎ, 187, 191 & 191/ఎ లలో భూమి విస్తీర్ణము 200.00 చ॥గ॥ల కలిగిన ప్లాట్ నెం. 99పై ఉన్న నివాస భవనము యావదాస్తి. **డాక్యుమెంట్ ప్రకారం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 100, **దక్షిణం:** ప్లాట్ నెం. 98, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 86.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం **రూ. 1,11,030.21 పైసలు (రూపాయలు ఒక లక్ష పదకొండు వేల ముప్పై మరియు పైసలు ఇరవై ఒక్కటి మాత్రమే)** ఒప్పందరేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** మీచే అమలు పరచబడిన రుణ పత్రములలోని వడ్డీ రేటు ప్రకారం నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.
ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తేది: 29.11.2025 — అధీకృత అధికారి
ప్రదేశం: జడ్చర్ల — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు
# తెలిపిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం) :** వనపర్తి జిల్లాలోని ప్రజలందరికి కలెక్టర్ ఆదర్శ్ సురభి 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో తమ అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. యువత మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉన్నత చదువులు, ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా లక్ష్య సాధనకు క ృషి చేయాలని కోరారు.జనవరి మాసంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, కొత్త సంవత్సరం నుండి ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని, పరిమితికి మించి కూర్చోపెట్టుకోవడం, అతి వేగం, నిబంధనలకు విరుద్ధంగా మలుపులు తిరగటం వంటివి చేయకుండా రోడ్డు భద్రత నియమాలు తూచ తప్పకుండా పాటించేందుకు కంకణం కట్టుకోవాలని సూచించారు.రోడ్డుపై తాము సురక్షితంగా ప్రయాణం చేస్తూ ఇతరులను సురక్షితంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై కొత్త సంవత్సరం నుండి భారీగా జరిమానాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## అనుమానస్పదంగామహిళా మృతి



**అల్వాల్, డిసెంబర్ 31( నినాదం) :** అల్వాల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ పరిధిలోని సూర్య నగర్ సాయి రెడ్డి కాలనీలో ఓ ఓపెన్ ప్లాట్లు లో గుర్తు తెలియని మహిళ పడుకున్నట్లు కనిపించ డంతో ప్లాట్ యజమాని నీళ్లు పోసి లేపే ప్రయత్నం చేయగా లేవకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన ప్లాట్ యజమాని సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళ చనిపోయిందంటూ నిర్ధారించి క్లూస్ టీం సహాయంతో మహిళా మ ృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. మహిళా మ ృతదేహంపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో అనుమానస్పద మ ృతిగా వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చసి దర్యాప్తు చేస్తున్నారు

## ధార్మిక కార్యక్రమాలు సమాజంలో
# శాంతి, ఐక్యత పెంపొందిస్తాయి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ**




**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం) :** కామారెడ్డి లో, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన 36వ మండల పూజా మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి , నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### మణుగూరు పోలీస్‌స్టేషన్‌ను
# తనిఖీ చేసిన డీఎస్పీ



**మణుగూరు, డిసెంబర్ 31 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్ ని స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి బుధవారంతనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది స్టేషన్ సీఐ నాగబాబు ఎస్ఐలు ఆయనకు గౌరవ వందనం పలుకుతూ స్వాగతం గా ఆహ్వానించారు. అనంతరం డిఎస్పి స్టేషన్లో రికార్డులను పెండింగ్ కేసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు వీలైనంత త్వరలో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి కేసులను పరిష్కరించాలని ఆయన స్టేషన్ సిబ్బందికి సూచించారు.సిబ్బంది పనితీరును పరిశీలించారు. కొన్ని కీలకమైన కేసులు దర్యాప్తు విధానాల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని ఆయన సిబ్బందికి సూచించారు. నేరం జరిగిన ప్రదేశాలను నేరస్తుల వివరాలను సేకరిస్తూ పూర్తి వివరాలను విచారణలో సేకరించే విధంగా నూతన టెక్నాలజీ విధానాలను అవలంబించాలనిఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలు పట్ల స్నేహపూరితంగా వ్యవహరించాలని ,ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసుకొని ఫిర్యాదుదారుడికి రసీదులు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈరోజు సాయంత్రం నుంచి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ప్రజలు అతిగా ప్రవర్తించకుండా ఉండేందుకు పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపు కొని ప్రజలు సురక్షితంగా ఉంటూ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన సూచించారు. వేడుకలను పురస్కరించుకొని అతిగా ప్రవర్తించే యువతను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అటువంటి వారి పట్ల కఠినంగా వివరించాలని స్టేషన్ సిబ్బందికి డిఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎస్సై నగేష్, శ్రవణ్ కుమార్, రైటర్ వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి గాలింపు సర్వే పూర్తి
### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు



**ఖమ్మం, డిసెంబర్ 31(నినాదం):** జిల్లాలో ఉన్న కుష్టు వ్యాధుల వివరాలను పూర్తిస్థాయిలో సర్వే చేస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి డాక్టర్ రామారావు అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పరిధిలో కుష్టివ్యాధుల సంఖ్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో ఈ నెల 18 నుంచి 31 వరకు నిర్వహించిన కుష్టువ్యాధి గాలింపు చర్యల (లసీడీసీ సర్వే) సర్వే ముగిసింది. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 5 కొత్త కుష్టు వ్యాధి కేసులు గుర్తించడం జరిగింది. జిల్లాలో అంచనా వేసిన మొత్తం జనాభా 15,77,120 కాగా, ఈరోజు వరకు 9,44,943 మందికి పరీక్షలు నిర్వహించాము . జిల్లాలో ఉన్న మొత్తం 3,67,012 ఇళ్లలో సర్వే బృందాలు 2,55,363 ఇళ్లను సందర్శించి పరిశీలనలు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ గాలింపు చర్యలలో భాగంగా 1,369 మంది అనుమానితులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించగా తుది పరీక్షల అనంతరం 5 నిర్ధారిత కుష్టు వ్యాధి కేసులు నమోదు అయ్యాయి. గుర్తించిన బాధితులకు తక్షణమే ఉచిత మల్టీ డ్రగ్ థెరపీ (ఎండీటీ) చికిత్స ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. కుష్టువ్యాధి పట్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ప్రారంభదశలోనే గుర్తిస్తే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. చర్మంపై స్పర్శ లేకుండా వుండే లేతరంగు మచ్చలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ప్రజలను కోరారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### అభివృద్ధిపై ప్రతి బుధవారం సమీక్షా సమావేశం
### నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం):** అధునాతన సౌకర్యాలతో, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి దేశంలోనే మన జిల్లా ఒక మోడల్ పబ్లిక్ స్కూల్ గా ఏర్పాటు చేసేలా కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి పనులపై అధికారులు పాఠశాల అభివృద్ధి కమిటీతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్రంలోని ప్రథమంగా నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు క్యాంపస్ విద్యాలయంగా, వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి లో ఏర్పాటు చేయనున్న తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్ల రూపాయలతో నిర్మించే అధునాతన భవనాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోని నిర్మించడం అత్యంత ప్రత్యేకమైన విశేషంగా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు అనుగుణంగానే పనులు వేగవంతం చేసి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు మండలకేంద్రంలో 10 ఎకరాల్లో రూ.12.5 కోట్లతో అన్ని హంగులు, డిజైన్లతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో చదివే పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అందించే విద్యను అందించేలా నిర్మిస్తున్న పాఠశాలల్లో అభివృద్ధి కమిటీ సభ్యులుగా పనిచేయడం అభినందనీయమని కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో వినియోగించి, ఏలాంటి లాభపక్షకు లోను కాకుండా మంచి ఆలోచనతో పనిచేయాలని, కలెక్టర్ కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కృషిచేసి ఈ ప్రాంతానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, నిస్వార్థంతో పని చేసిన కమిటీ సభ్యులకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని వారిని రాష్ట్ర, జిల్లాస్థాయిలో సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి ఇసుక ఇబ్బంది కలకూడదని వంగూరు, పోల్కంపల్లిలో కొనసాగుతున్న నిర్మాణాల వద్ద ఇసుకను డంపింగ్ చేయడం జరిగిందని, నిర్మాణాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన డిజైన్ రూపంలోనే నిర్మాణాలు జరగాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి ప్రతి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించాలని ప్రతి మాసంలో ఒక సమావేశానికి కలెక్టర్ గా తను లేదా అదనపు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో వందశాతం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, ఇప్పటికే పలువురు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించి కల్వకుర్తి, హైదరాబాద్లోని ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఈ పాఠశాల త్వరగా ఏర్పాటు చేస్తే వంగూరుతో పాటు అచ్చంపేట, ఉప్పునుంతల, డిండి, చారకొండ, వెల్దండ తదితర మండలాల నుంచి వచ్చే విద్యార్థి సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని, అప్పుడు దేశం, రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి అనేకమంది వచ్చి ఈ పాఠశాలను పరిశీలిస్తారని ఇది ఒక మోడల్ గా రూపుదిద్దు కుంటుందని కలెక్టర్ తెలిపారు.


పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి నిధుల కొరత లేదని, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అంతకుముందు వంగూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ డిజైన్ ను, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పోల్కంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న నర్సరీ నుండి పదవ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనుల వివరాలను కలెక్టర్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, తాహసిల్దార్ మనోహర్, ఎంపీడీవో బ్రహ్మచారి, మండల విద్యాధికారి మురళి మనోహర చారి, పాఠశాల నోడల్ ఆఫీసర్ నర్సిరెడ్డి, ఏఈ కోటేశ్వరరావు, వంగూరు సర్పంచ్ యాదయ్య, తెలంగాణ పబ్లిక్ స్కూల్ కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మణుగూరు, డిసెంబర్ 31 (నినాదం):** మణుగూరు మండలంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించి కోటి రూపాయలు విలువ చేసే అభివృద్ధి పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ముందుగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పీకే వన్ సెంటర్, విట్టల్ రావు నగర్, శ్రీరామ్నగర్ బస్తి, శివలింగాపురం, ప్రాంతాల్లో సైడ్ డ్రైన్లు వాటర్ ట్యాంకు అంచనాల అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వము ప్రామాణికంగా తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పట్టణాలు బాగుంటాయని రాష్ట్రాలు బాగుంటే దేశం కూడా బాగుంటుందని ఆయన అన్నారు. దేశ అభివృద్ధికి ప్రజలే మూల స్తంభాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పట్ల ముఖ్యంగా యువకులు మహిళలు ముందు వరుసలో ఉండి పథకాలు లబ్ధి పొందే విధానాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు కూడా చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మంచినీటి సౌకర్యము రహదారులు సౌకర్యము సిసి రోడ్లు అభివృద్ధి చేయడం డ్రైనేజీలు కాలువలు సుందరీకరించడం తదితర పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ప్రజా సహకారంతో ముందుకు వెళ్లాలని మున్సిపాలిటీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో ప్రజలను కూడా భాగస్వామి చేస్తూ వారి అభిప్రాయాలు కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. రాబోయే వేసకాల సీజన్లో మణుగూరు మున్సిపాలిటీలో త్రాగునీరు ఎద్దడి రాకుండా అధికారులు ముందుస్తూ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉండే సమస్యలను పరిష్కరించేందుకు వారంలో ఒక రోజును కేటాయిస్తూ ప్రజల ఫిర్యాదులను కూడా స్వీకరించి ప్రజలు మెచ్చుకునే విధంగా ప్రజాపాలన అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సర్పంచులు వార్డ్ మెంబర్లు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి
### స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం):** నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా కలెక్టర్‌ను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం తన చాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ను పలువురు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి పరిచయం చేసుకున్నారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్‌కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం):** బాన్సువాడ నియోజకవర్గం లోని కళ్యాణ లక్ష్మి, ,షాది ముబారక్ చెక్కులను 78 మంది లబ్ధిదారులకు 78,09,048/- రూపాయల చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు లు బుధవారం పంపిణీ చేశారు. బాన్సువాడ నియోజక వర్గం చందూర్ మండలం 25 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు, ఇద్దరు షాది ముబారక్ లబ్ధిదారులకు మొత్తం 27 మందికి 27,03,132/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి శ్రావణి డా.లాల్ సింగ్, కృష్ణ, ఉమ సంజీవ్ మాజి సర్పంచ్ సాయిరెడ్డి సత్యనారాయణ చందూర్ మండలాల అధికారులు , నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### • పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 31 (నినాదం):** నూతన సంవత్సరం 2026 సందర్భంగా ప్రజలందరు ఎలాంటి అభద్రతాభావంతో లేకుండా సుఖ శాంతులతో ఉండాలని నిజామాబాద్ ప్రజలందరకి పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శుభాకాంక్షలు తెలిపారు. నూతన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందుగా " శాంతి భద్రతలు " అనేవి చాలముఖ్యమైనవి. మన రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి అలజడులు అశాంతి లేకుండా ఉన్నప్పుడే, మన రాష్ట్రానికి పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు వచ్చి మన రాష్ట్రం బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందుతుందని సీపీ తెలియజేశారు. కావున ప్రజలందరు శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీసులకు సహకరించాలి. అలాంటి సమయంలోనే ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మరింత దృఢంగా బలపడి ప్రజలకు పోలీసులకు మంచి సత్సంబంధాలు ఏర్పడుతాయి. చట్టంకు అనుగుణంగా ఉండేవారికి ఫ్రెండ్లీ పోలీస్, చట్టాని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది





### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు, డిసెంబర్ 31 (నినాదం):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ నీ గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ హౌసింగ్ మరియు పౌర ప్రసారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం లో తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రిలకు జిల్లా కార్యవర్గ సభ్యులకు గెజిటెడ్, అధికారులకు,ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించడంలో ముందుంటుందని తెలియజేశారు.గెజిటెడ్ అధికారులు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాను ముందు వరుసలో ఉంచుతున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు గంగవరపు నరేందర్, మల్లెల రవీంద్ర ప్రసాద్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు,హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్,మహిళ అధ్యక్ష కార్యదర్శులు జి ఉషశ్రీ, సుధారాణి,జిల్లా కార్యవర్గ సభ్యులు జీ రమేష్,కనపర్తి వెంకటేశ్వర్లు,బి.హరీష్,బి కృష?,కరుణశ్రీ, ఎం సతీష్, బి రాంబాబు,జై పుష్పరాజు, వై మంజుల,బి బాలాజీ,కే విజయలక్ష్మి,ఎం గోపాలకృష్ణ, గౌస్ పాష,బి శంకర్,డి అరుణ కుమారి, బి శారద,ఎస్ భాస్కర్, గుమ్మడి మల్లయ్య, తమ్మిశెట్టి శ్రీనివాస్,ఎండి తాజుద్దీన్,కేజీబీవీ ప్రసాద్, మోదుగ వెంకటేశ్వర్లు,జె చిరంజీవి,డిగ్రీ కళాశాల అధ్యాపక సంఘం బూరుగు శ్రీనివాస్,ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి నవీన జ్యోతి,ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయ సంఘ బాధ్యులు ప్రసాద్ బాబు, ఫణి కుమార్ మోహన్, కోపరేటివ్ డిపార్ట్మెంట్ శ్రీనివాసరావు ఏడుకొండలు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కరుణాశ్రీ,అరుణ కుమారి, జూనియర్ కళాశాల సంఘం బాధ్యులు తిరుపతిరావు,నాగేంద్ర బాబు,క్రిష్ణ కిరీటి,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులు పల్లె బాట





**గుండాల, డిసెంబర్ 31 (నినాదం):** బుధవారం విద్యుత్ శాఖ అధికారులు డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్,సిఈ ఆపరేషన్ రాజు చౌహాన్, ఇల్లందు లోని 132/33 కే.వి ఉపకేంద్రం ను పరిశీలించి గుండాల మరియు ఆళ్లపల్లి మండలాల యొక్క వోల్టేజ్ మరియు మాక్సిమం, మినిమం లోడ్ వివరాలు తెలుసుకొని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించుటకు ట్రాన్స్కో సిఈ రాంకుమార్ మరియు ట్రాన్స్కో డిఈ స్వామి తో చర్చించి పలు సూచనలు చేసారు.వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష్యం గా పని చేస్తున్నామని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ తెలియచేసారు. ముత్తపురం గ్రామం లో పల్లె బాట నిర్వహించడం జరిగినది. రైతులతో ముఖాముఖీ సందర్భంగా రైతులు బోర్ మోటార్ దగ్గర తప్పనిసరిగా కెపాసిటర్ లు అమర్చుకోవాలని, రైతులు తమంతటా తాము ఎటువంటి రిపేర్ లు చేయరాదని ఎటువంటి సమస్య ఉన్న 1912 కు పిర్యాదు ఇవ్వవలెనని కోరటం జరిగింది. విద్యుత్ భద్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. మామకన్ను మరియు గుండాల 33/11 కే.వి ఉపకేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీజీఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆపరేషన్ మహేందర్,డిఈ ఆపరేషన్ రంగస్వామి, డిఈ ఎంఆర్టీ వెంకటేశ్వర్లు, ఏడిఈ ఆపరేషన్ ఇల్లందు రామారావు, ఏఈ ఆపరేషన్ గుండాల జగదీష్, మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి చిరునవ్వే నా ఆశయం
### రేగళ్ల పెద్దతండా సర్పంచ్ లావుడ్యా పూర్ణ



**కొత్తగూడెం, డిసెంబర్ 31 (నినాదం):** రేగళ్ల పెద్దతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ లావుడ్యా పూర్ణ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సుఖశాంతులు నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా పూర? మాట్లాడుతూ.. గ్రామ ప్రజల విశ్వాసం, సహకారమే తనకు ప్రధాన బలమని పేర్కొన్నారు. “సర్పంచ్‌గా కాదు, ప్రజల సేవకుడిగా పనిచేయడమే నా లక్ష్యం. ప్రతి ఇంట్లో చిరునవ్వు కనిపించాలన్నదే నా ఆశయం” అని తెలిపారు. నూతన సంవత్సరంలో గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారులు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే విద్య, ఆరోగ్యం, సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామ అభివృద్ధి ప్రజల ఐక్యతతోనే సాధ్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గ్రామ ప్రగతిలో భాగస్వాములుగా నిలవాలని కోరారు. రేగళ్ల పెద్దతండా గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు నూతన సంవత్సరంలో మరింత నిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇస్తూ, గ్రామ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త సంవత్సరంలో తీపి కబురు చెబుతాం
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
### మంత్రి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు



**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 31: (నినాదం):** కొత్త సంవత్సరంలో జర్నలిస్టులకు తీపి కబురు చెబుతామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. శాలువ కప్పి, పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ కొత్త సంవత్సరం జర్నలిస్టులు అందరికీ సుఖ సంతోషాలతోపాటు, ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకు తోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జిల్లా ఉపాధ్య క్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, హరీష్ శ్రీధర్ శర్మ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ కార్యదర్శి కొరకొప్పుల రాం బాబు,పానకాలు, మెట్రో వెంకట రెడ్డి నల్లమోతు శ్రీనివాస్ యాదగిరి రవీందర్ ఉల్లోజు రమేష్ పాల్గొన్నారు

# నూతన సంవత్సర వేడుకలు..
# శాంతియుతంగా జరుపుకోవాలి

### • నేలకొండపల్లి ఎస్సై సంతోష్



**నేలకొండపల్లి, డిసెంబర్ 31(నినాదం):** నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు అసౌకర్యము కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ తెలిపారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ప్రారంభం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ముఖ్యంగా తల్లిదండ్రులు యుక్త వయసు పిల్లలకు మరి ముఖ్యంగా మైనర్ పిల్లలకు బైకులు కార్లను ఇస్తే వారు ఆ వాహనాలను వేగంగా నిర్లక్ష్యంగా లేక మద్యం మత్తులో నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకోవాలి. న్యూ ఇయర్ సందర్భముగా డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు అతివేగం ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు.త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయటం జరుగుతున్నది.అన్ని కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును.31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట తరవాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను,అసౌకర్యము కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంటలోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుచున్నాము. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకలు పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసిన లేక ఈవెంట్ జింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలు పంపటం జరుగుతుంది. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాము.

# విశాఖలో మళ్లీ డ్రగ్స్ కలకలం

## మాదక ద్రవ్యాలకు బానిసవుతున్న విశాఖ యువత



**విశాఖపట్నం, (నినాదం):** విశాఖపట్నంలో మరోసారి డ్రగ్స్ పట్టుబడడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల తనిఖీల్లో ముగ్గురు నిందితులు పట్టుబడగా.. వారి వద్ద మాదక ద్రవ్యాలు లభ్యమయ్యాయి. దీంతో మరోసారి నగరంలో ఆందోళనలు మొదలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం ఎంవీపీ సెక్టార్ లో డ్రగ్స్ వినియోగంపై పోలీసులు పక్కా సమాచారం అందుకున్నారు. ఈ మేరకు ప్రత్యేక బృందంగా ఏర్పడి నిఘాను ఉంచారు. నిందితులు డ్రగ్స్ వినియోగిస్తున్న సమయంలో వారిని పట్టుకునేందుకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో వినయ్, సాయి, శ్యామ్ అనే వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి 4.5 గ్రాముల ఎండీఎంఏ, 5.5 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు వినయ్ బెంగళూరు నుంచి విశాఖకు డ్రగ్స్ తీసుకొచ్చినట్లు గుర్తించారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**గత జూలైలో..**

విశాఖపట్నంలో కొకైన్ తరలిస్తున్న ఇద్దరు నిందితులను విశాఖపట్నం మూడో పట్టణ పోలీసులు జూలైలో అరెస్టు చేశారు. నిందితులను సీతమ్మధార ప్రాంతానికి చెందిన అక్షయ్ కుమార్, దక్షిణాఫ్రికాకు చెందిన థామస్ గా పోలీసులు గుర్తించారు.

వారి నుంచి 25 గ్రాముల కొకైన్ ను స్వాధీనం చేసుకున్నారు. అక్షయ్ కుమార్ తోపాటు అతడి స్నేహితులు రఘు, కృష్ణ చైతన్య, గౌతం కలిసి డ్రగ్స్ సేవించేందుకు ఢిల్లీకి చెందిన ప్రిన్సీ అనే వ్యక్తి ద్వారా ఆర్డర్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

**నవంబరులో..**

ఈగల్ టీం.. విశాఖపట్నం సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు నవంబరులో నిర్వహించిన తనిఖీల్లో డ్రగ్స్ లభించాయి. ఈ ఆపరేషనులో చరణ్ అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 36 ఎల్ఎస్డీ బ్లాట్స్ స్వాధీనం చేసుకున్నారు.

# వృద్ధులను గౌరవించుకోవడం మన బాధ్యత

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో మంత్రి దుర్గేశ్



**కాకినాడ, డిసెంబర్ 31 (నినాదం):** కుటుంబాలను నిలబెట్టి.. సేవలందించిన వృద్ధులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. వృద్ధుకలు గౌరవం ఇవ్వడం మన బాధ్యతని అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం కూడా వారికి ప్రాధాన్యత ఇస్తూ ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా పెరవలి మండలం అన్నవరప్పాడులో బుధవారం పలువురు వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నవరప్పాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణకు రూ. 2 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే పుష్కరాలకు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రంగినీడి గంగాధరరావు కుమారుడు సత్యనారాయణ (బాబి) ఇటీవల మృతి చెందడంతో గంగాధరరావును, సోదరుడు కట్లయ్యల కుటుంబాలను మంత్రి పరామర్శించారు.

# బనకచర్లపై అభ్యంతరాలు ఎందుకు?

## వృధా జలాలు వాడుకుంటే తప్పేంటి

## కెసిఆర్ విమర్శలల్లో అర్థం లేదు: గోరంట్ల



**రాజమహేంద్రవరం, డిసెంబర్ 31 (నినాదం):** గోదావరిపై దిగువ రాష్ట్రంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకుంటే తప్పేంటని మాజీమంత్రి తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఇది వృధా జలాలను వాడుకోవడం తప్ప మరోటి కాదన్నారు. అధికారంలో లేనప్పుడు చంద్రబాబుపై విమర్శలు చేయడం కేసీఆర్‌కు అలవాటన్నారు. ఆయన నాకంటే జూనియర్. కేసీఆర్ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల అవినీతిపై విచారణ జరుగుతోంది. తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలను కేసీఆర్, జగన్ పరిష్కారం కానివ్వలేదని అన్నారు. కలసి నడుద్దామని చెప్పిన వారే ఇప్పుడు కయ్యాలకు కాలుదువ్వుతున్నారని మండిపడ్డారు. వృధా జలాల విషయంలో ఏపికే హక్కులు ఉంటాయని అన్నారు. ఇదిలావుంటే ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. అవమానాలు ఎదురైనా కూటమి కొనసాగుతుందని బుచ్చయ్య చౌదరిఅన్నారు. ముందుచూపు గల సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అర్థం చేసుకున్నారని చెప్పారు. సినీ పరిశ్రమకు చెందిన వాళ్లతో ఆయన్ను రెచ్చగొట్టాలని వైకాపా చూస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదు. జగన్ నియంత. తెలుగు యూనివర్సిటీ సమస్యను ఇటీవల పరిష్కరించాం. వైకాపా నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ నోరు అదుపులో పెట్టుకోవాలని గతంలోనే చెప్పేవాడిని. నా మాట విననందుకు ఇప్పుడు వాళ్లు ఫలితం అనుభవిస్తున్నారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు.

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత బాబుదే: దేవినేని

**విజయవాడ, డిసెంబర్31 (నినాదం):** కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటయయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.

# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

## వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక



**నెల్లూరు, డిసెంబర్ 31 (నినాదం):** ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# పట్టెడన్నం పెట్టే కరువు పనిపై కుట్రలు చేశారు

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల



**అమరావతి, (నినాదం):** MGNREGA పథకం పేరును కేంద్ర ప్రభుత్వం ఇటీవల మార్పు చేసింది. పేరు మార్పును ఏఐసీసీ నాయకత్వం వ్యతిరేకిస్తోంది. ఈ క్రమంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా కూడా పేరు మార్పుపై స్పందించారు. మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ స్కీంను వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీన్ యాక్ట్ – 2025గా మార్చడాన్ని తప్పుబట్టారు. పట్టెడన్నం పెట్టే కరువు పనిపై కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని ఆరోపించారు. చట్టాన్ని మార్చి ఉపాధి హామీలోని ఊపిరి తీశారన్నారు. కొత్త చటంలో ఉపాధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ అమలు చేసిన MGNREGA, బిజెపి తెచ్చిన VBGRAMGకి మధ్య నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు. దానికి ఒక నల్ల చట్టంగా అభివర్ణించారు. రాష్ట్రాల మీద ఆర్థిక భారం మోపి, గ్రామ స్వరాజ్యం వినాశనం చేసే దిశగా కేంద్ర ఈ కొత్త చట్టం తెచ్చిందన్నారు. నూతన పథకంలో పనులను గ్రామసభ కాకుండా దిల్లీ పెద్దలు నిర్ణయిస్తారని.. అది ప్రజల పని హక్కును కాలరాస్తుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి చట్టాన్ని తామెప్పుడూ చూడలేదన్నారు. అన్ని గ్రామాల్లో కాకుండా కేవలం ఎంపిక చేసిన గ్రామాల్లోనే పనులు కల్పిస్తారా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జాతీయ ఉపాధి హామీ పథకానికి బీజం పడిందన్నారు. ఆయన ఒత్తిడితో 2006లో ఉపాధికి శ్రీకారం చుట్టింది తొలుత ఏపీలోనే అని గుర్తు చేశారు. పనికి ఆహారం పథకం అమలులో వైయస్ఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కరువు పని విజయవంతంలో ఏపీ రోల్ మోడల్ అయ్యిందన్నారు. బత్రుకుకు గ్యారంటీ ఇచ్చి, వలసలు నివారించి, పేదల కొనుగోలు శక్తిని పెంచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నేడు నీరుగారి పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. MGNREGAకు ఏపీ పుట్టినిల్లు అని స్పష్టం చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు, మాజీ ముఖ్యమంత్రి ఆశయ సాధనను కాపాడేందుకు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలను చేపడతామని ప్రకటించారు. కలిసి వచ్చే పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలను కలుపుకొని అన్ని జిల్లాలో ఉద్యమిస్తామన్నారు. నూతన చట్టాన్ని వెనక్కు తీసుకొని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి అమలుపరచాలని డిమాండ్ చేశారు.

# పరకామణి చోరీ కేసులో ఫిర్యాదుదారుడి మృతి

## కేసు కోర్టు పరిధిలో ఉందన్న ఎస్పీ



**అనంతపురం, (నినాదం):** టీటీడీ పరకామణి చోరీ కేసులో ప్రధాన ఫిర్యాదుదారుడైన మాజీ ఏవీఎస్ఓ సతీష్ గత నవంబరులో అనుమానాస్పదంగా మృతి చెందారు. అనంతపురం జిల్లాలోని తాడిపత్రి సమీపంలో ఉన్న కోమలి గ్రామం వద్ద ఆయన మృతదేహం లభ్యమైన విషయం విదితమే. రైల్వేట్రాక్ సమీపంలో ఆయన విగతజీవిగా పడి ఉండడం గమనించి అప్పట్లో పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలాన్ని డీఐజీ షిమోషి, అనంతపురం ఎస్పీ జగదీశ్ సందర్శించారు. సతీష్ కుమార్ మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు. అంతేకాకుండా పలుమార్లు సీన్ రికన్ స్ట్రక్షన్ కూడా చేశారు. కేసు కీలక దశకు చేరిన క్రమంలోనే ఫిర్యాదుదారుడైన టీటీడీ మాజీ ఏవీఎస్ఓ మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. దీనిపై పలు ఊహాగానాలు కూడా వచ్చాయి. అయితే సతీష్ ది హత్య అనే అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. కాగా ఆత్మహత్య అనే కోణంలో కూడా వాదనలు వెలికివచ్చాయి. అయితే ఓ మీడియా సమావేశంలో టీటీడీ మాజీ ఏవీఎస్ఓ సతీష్ మరణం కేసు గురించి ఎస్పీ జగదీశ్‌ను ఓ విలేకరి ప్రశ్నించారు. అందుకు ఎస్పీ సమాధానం ఇచ్చారు. కేసు విచారణ కొనసాగుతోందని అన్నారు. అయితే కోర్టు పరిధిలో ఉన్నందున దానిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేమన్నారు. కేసుకు సంబంధించిన వివరాలను త్వరలోనే మీడియాకు వెల్లడిస్తామని చెప్పారు.

## కశింకోట తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి నోటీసులు

**అనకాపల్లి, (నినాదం):** అనకాపల్లి జిల్లా కశింకోట తహశీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. 2020 సెప్టెంబర్ 2న ఈ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పరిపాలనలో తీవ్రమైన లోపాలు, అనధికార వ్యక్తుల ప్రమేయం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఏసీబీ అధికారులు గుర్తించారు. సివిల్ సర్వీస్ రూల్స్ ఉల్లంఘన జరిగినట్లు రెవెన్యూ శాఖకు సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ నేపథ్యంలో మాజీ తహశీల్దార్ బత్తుల సుధాకర్ సహా మొత్తం 14 మంది సిబ్బందికి ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్ ఈ మేరకు నోటీసులను జారీ చేశారు. నిబంధనల ఉల్లంఘనపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. గతంలో జరిగిన ఈ తనిఖీల్లో సుమారు 1,901 మ్యుటేషన్ దరఖాస్తులను పరిశీలించగా, వాటిలో 941 దరఖాస్తులను నిబంధనలకు విరుద్ధంగా తిరస్కరించినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా కార్యాలయంలోని సేఫ్ బాక్సుల్లో లెక్కల్లో చూపని నగదు లభించడం, రైతులకు అందజేయాల్సిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పెండింగ్‌లో ఉంచడం వంటి అక్రమాలు వెలుగు చూశాయి. కార్యాలయంలో ఏ సంబంధం లేని నలుగురు ప్రైవేట్ వ్యక్తులు విధులు నిర్వర్తించడంపై ఏసీబీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

# నవ దంపతుల మృతికి క్షణికావేశమే కారణం

## ఎస్పీ చందన దీప్తి



**పార్వతీపురం, (నినాదం):** ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం రావుపల్లికి చెందిన కోరాడ సింహాచలం(25), అంకవరం గ్రామానికి చెందిన భవాని(19) ఈ నెల 20న రైలు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలిసిందే. యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లి – ఆలేరు రైలు మార్గంలో ఇద్దరు దంపతులు రైలు నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వచ్చాయి. అయితే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు అనంతరం మీడియాకు కేసు వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా నవ దంపతుల మృతి కేసు పై రైల్వే ఎస్పీ చందన దీప్తి కీలక వివరాలను వెల్లడించారు. దంపతుల మృతికి రైలులో వారి మధ్య తలెత్తిన ఘర్షణే కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని, విజయవాడ వెళ్లేందుకు మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ఎక్కిన ఈ దంపతులు, ప్రయాణంలో గొడవ పడ్డారని, ఆ క్రమంలోనే భార్య భవాని క్షణికావేశంలో రన్నింగ్ ట్రైన్ నుంచి కిందకు దూకేసిందని ఎస్పీ తెలిపారు. భార్య కిందకు దూకేయడంతో షాక్‌కు గురైన భర్త సింహాచలం, ఆమెను కాపాడుకునే ప్రయత్నంలో తాను కూడా రైలు నుంచి కిందకు దూకేశాడని, ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని పోలీసులు నిర్ధారించారు. ఈ దంపతుల మధ్య జరిగిన గొడవను ఒక తోటి ప్రయాణికుడు తన మొబైల్‌లో వీడియో తీయడం ఈ కేసు దర్యాప్తులో కీలకంగా మారిందని, ఈ వీడియో ఫుటేజ్ ఆధారంగా కేసును లోతుగా విచారిస్తున్నామని, దంపతుల మరణానికి గల కారణాలను స్పష్టంగా విశ్లేషించడం సులభమైందని ఎస్పీ చందన దీప్తి వివరించారు. పెళ్లైన రెండు నెలలకే ఈ జంట ఇలా ప్రాణాలు కోల్పోవడం ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిన విషయం తెలిసిందే.

# ద్రాక్షారామంలో దైవానికి అవమానం..

## పోలీసుల అదుపులో నిందితుడు



**ద్రాక్షారామం, (నినాదం):** ప్రసిద్ధ పంచారామ క్షేత్రాల్లో ఒకటైన ద్రాక్షారామంలో మహాపాపం జరిగింది. ద్రాక్షారామ భీమేశ్వరాలయంలోని ఉత్తర గోపురం వద్ద దైవానికి అవమానం జరిగింది. సప్తగోదావరి నది ఒడ్డున ఉన్న కపాలేశ్వర స్వామి లింగాన్ని ఓ దుండగుడు భిన్నం చేసి ఘోర అవమానానికి గురిచేశాడు. దీంతో స్థానికంగా కలకలం రేగింది. మంగళవారం ఉదయం జరిగిన ఈ ఘోర ఘటనపై పోలీసులు సత్వరమే స్పందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు. కాకినాడ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా నాయకత్వంలో నిందితుడి కోసం గాలింపును నిన్ననే ప్రారంభించారు. ఈ క్రమంలో తోటపేటకు చెందిన ఓ అనుమానితుడిని పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని శీలం శ్రీనివాస్ గా పోలీసులు గుర్తించారు. శివలింగం ఎందుకు ధ్వంసం చేశారనే కోణంలో నిందితుడిని విచారిస్తున్నారు. పూజారితో వివాదం కారణంగానే దుశ్చర్యకు పాల్పడినట్లు నిందితుడు చెబుతున్నాడని పోలీసులు చెబుతున్నారు.

**సీరియస్ అయిన సీఎం..**

ద్రాక్షారామంలో దుండగుల దుశ్చర్యపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఏ మతానికి చెందిన దైవ దూషణ జరిగినా అది ఖండించదగిన విషయంగా స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో సీఎం మాట్లాడారు. బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు తనకు అందించాలని సీఎం మంత్రికి సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయాల పరిసరాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

**దుండగుడి దుశ్చర్య..**

ద్రాక్షారామంలోని పురాతన శివలింగం ధ్వంసం కేసులో ప్రధాన అనుమానితులు అర్ధరాత్రి ఒకటిన్నర గంటల సమయంలో సప్త గోదావరి నది ఒడ్డుకు వచ్చాడు. తన స్కూటీని అక్కడ పార్క్ చేసి ఓ బ్యాగ్ తో లోపలికి ప్రవేశించాడు. కపాలేశ్వర స్వామి లింగాన్ని భిన్నం చేసి అక్కడ నుంచి పరారయ్యాడు. ఇదంతా సీసీటీవీ ఫుటేజీలో రికార్డు అయ్యింది. ఈ దుశ్చర్య పట్ల సర్వత్రా భక్తుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. సమాజంలో మత సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా దుండగుడు వ్యవహరించాలని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మందుబాబులకు బిగ్‌షాక్..

## ఫుల్ బాటిల్‌పై రూ.50 పెంపు



**అమరావతి, (నినాదం):** న్యూఇయర్ వేళ మందుబాబులకు మద్యం వ్యాపారులు భారీ షాకిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లాలో మద్యం రేట్లు పెంచారు. ఫుల్ బాటిల్‌పై అదనంగా రూ.50 పెంచారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా వ్యాపారులు రేట్లు పెంచడంపై మందుబాబులు మండిపడుతున్నారు. ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు.. నూతన సంవత్సరం సందర్భంగా మద్యం దుకాణాల పనివేళల్లో ప్రభుత్వం పలు మార్పులు చేసింది. డిసెంబర్ 31, జనవరి 1న రాత్రి 12 గంటల వరకు మద్యం షాపులను నడుపుకునేందుకు అనుమతి జారీ చేసింది. ఈ రెండు రోజులు వైన్ షాపులతో పాటు బార్లు, ఇన్ హౌస్ లైసెన్సులు, పర్మిట్ రూమ్ లైసెన్సులకు ఈ నిబంధనలు వర్తించనున్నాయి.

**న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి..**

ఇక ఏపీ టూరిజం ఆధ్వర్యంలో నడిచే హోటళ్లకు కూడా అనుమతి ఇచ్చింది. న్యూ ఇయర్ సందర్భంగా ఆ రెండు రోజుల పాటు మాత్రమే అర్ధరాత్రి 12 గంటల వరకు నడుపుకునేందుకు అనుమతి ఇచ్చారు. మిగతా రోజుల్లో యథావిధిగా కార్యకలాపాలు ఉండనున్నాయి. ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించిన ప్రభుత్వం.. శాంతి భద్రతలను ఎలాంటి ఆటకం కలగకుండా నిర్వహించుకోవాలని ఆదేశించింది. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే పోలీసులు చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది.

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**అమరావతి, (నినాదం):** కొత్త ఏడాదిలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణి చేయనున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు. రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కొత్త పాస్ పుస్తకాలను అందజేస్తామని వెల్లడించారు. ఇప్పటికే గ్రామాల్లో రీసర్వే పూర్తైందని పేర్కొన్నారు. మొత్తం 21.80 లక్షల పాస్ పుస్తకాల పంపిణీకి సన్నాహాలు చేస్తున్నాని తెలియజేశారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జనవరి 2 నుంచి ప్రారంభమవుతుందన్నారు. జనవరి 9 వరకు గ్రామ సభల్లో పాస్ పుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు. వెబ్ ల్యాండ్ లోని వివరాల ప్రకారమే ఎటువంటి తప్పులు లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. అయితే అధికారులు పాస్ బుక్ ఇచ్చేటప్పుడు రైతుల వేలిముద్రను తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో 8వేల గ్రామాల్లోని భూముల రీసర్వే ప్రక్రియ చేపట్టారన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్ తోపాటు పాస్ పుస్తకాలపై వైయస్ జగన్ బొమ్మతో భూహక్కు పత్రాలనిచ్చారని గుర్తు చేశారు. ఆ విషయం రైతులను ఎంతో ఆందోళనకు గురి చేసిందన్నారు. ఇప్పుడు రాజముద్ర, క్యూఆర్ కోడ్ తో మాత్రమే పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని ప్రకటించారు.

# భార్యపై అనుమానంతో హత్య

**పల్నాడు, డిసెంబర్31 (నినాదం):** భార్యా, భర్తల మధ్య అనుబంధం రోజు రోజుకు క్షీణించిపోతోంది. అనుమానం పెనుభూతంగా మారుతోంది. కట్టుకున్న భార్యను మోసం చేసి వివాహేతర సంబంధాలు పెట్టుకున్న భర్తలు ఉన్నట్లే, భర్తలను మోసం చేస్తున్న భార్యలు కూడా ఉన్నారు. చిన్న చిన్న కారణాలతో దంపతుల మధ్య గొడవలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఇక అనుమానం ఉన్న భార్యా,భర్తల సంగతి చెప్పక్కర్లేదు. అనమానం అనే రోగంతో భార్యను భర్త అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనలు ఇటీవల చాలానే చూశాం. ఇప్పుడు తాజాగా పల్నాడు జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. అనుమానానికి ఓ నిండు ప్రాణం బలైంది. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట మండలం వేలూరులో భార్యను భర్త దారుణంగా హత్య చేశాడు. వేలూరులో సాల్మన్ రాజు, పుష్ప దంపతులు నివాసముంటున్నారు. అయితే పెళ్ళైనప్పటి నుంచి భర్తకు భార్యపై అనుమానం ఉండేది. దీని కారణంగా ప్రతీరోజు ఇరువురి మధ్య గొడవలు జరిగేవి. అలాగే గత రాత్రి కూడా ఇదే విషయంపై దంపతుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కోపంతో ఊగిపోయిన భర్త సాల్మన్ రాజు భార్యపై అనుమానంతో పచ్చడి బండతో కొట్టాడు. తీవ్రంగా గాయపడిన పుష్ప అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ హత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నకిలీ మద్యం కేసులో.. నిందితులకు రిమాండ్ పొడిగింపు



**అమరావతి, (నినాదం):** నకిలీ మద్యం కేసులో నిందితులకు కోర్టులో ఊరట లభించలేదు. నేటితో రిమాండ్ గడువు ముగియడంతో అధికారులు వారిని విజయవాడ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. తదుపరి విచారణ నిమిత్తం వారి రిమాండ్ పొడిగించాలని అధికారులు న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు పిటిషన్ ను దాఖలు చేశారు. పిటిషన్ విచారించిన కోర్టు అధికారుల వినతిపై సానుకూలత వ్యక్తం చేసింది. రిమాండ్ గడువును పొడిగించేందుకు అంగీకరించింది. జనవరి 12 వరకు నిందితుల రిమాండ్ కు అనుమతినిచ్చింది. దీంతో జోగి రమేశ్ సోదరులతో పాటు కేసులోని ఇతర నిందితుల రిమాండ్ గడువు ముందుకు పొడిగించడం జరిగింది. విచారణ అనంతరం భద్రతా కారణాల దృష్ట్యా నిందితులను తిరిగి విజయవాడ జిల్లా జైలుకు అధికారులు తరలించారు. ఈ సంచలన కేసులో అద్దెపల్లి జనార్ధన్ రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా మాజీ మంత్రి జోగి రమేశ్‌ను పోలీసులు 32వ నిందితుడిగా చేర్చారు. గత ప్రభుత్వ హయాంలో జోగి రమేశ్ ప్రోద్బలంతోనే ఇబ్రహీంపట్నం, తంబళ్లపల్లి ప్రాంతాల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రాలను నిర్వహించినట్లు అభియోగాలు ఉన్నాయి. అంతేకాకుండా కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఈ నకిలీ మద్యం మాఫియా ప్లాన్ చేసిందని, ఇందుకు జోగి రమేశ్ భారీగా ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురు నిందితుల బెయిల్ పిటిషన్లను కోర్టు తిరస్కరించగా, లోతైన విచారణ కోసం పోలీసులు వీరిని కస్టడీలోకి తీసుకుని విచారించే ప్రక్రియను కూడా కొనసాగిస్తున్నారు.

సంపాదకీయం

ఆందోళనకరంగా

# డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిఫ్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సీసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

# అమరావతికి భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

## కొత్తగా మళ్లీ ల్యాండ్ పూలింగ్‌కు రంగం సిద్ధం



**అమరావతి,డిసెంబర్31(నినాదం):** అమరావతి రైతుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. త్రిసభ్య కమిటీ తరచూ సమావేశం అవుతున్నా వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాలట్లను, నష్టపరిహారం విషయంలో మాటలతో సరిపెడు తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పాత వ్యవహారాలనే పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభు త్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తిం చింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యక లాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నిచ ర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యా లయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబ ర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబ ర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తు న్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖా స్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసు కోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసిం ది. వీటితోపాటు పూలింగుకు భూములి చ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్ల వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండో దశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చం ద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యం డ్రాయి, కర్లపూడి-లేమ్లలెలో మొత్తం తొమ్మి ది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రభుత్వం చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో జరగడం లేదన్న ఆరోపణలను మంత్రి నారాయణ పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని కూడా రైతుల ప్లాట్ల సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

## కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

**అమరావతి, డిసెంబర్ 31(నినాదం):** కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు

**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం):** యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురం హవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అస భ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆది వారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమో దు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోద య్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యల పై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వే గాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసు లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఆగని యూరియా కష్టాలు



**వరంగల్, డిసెంబర్ 31(నినాదం):** యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శిం చింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.

# స్వార్థమే పరమార్థం... కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం




ఏటా నూతన సంవత్సర తొలి దినాన్ని, ఐక్య రాజ్య సమితి మిలీనియం డే గా, గ్లోబల్ ఫ్యామిలీ డే గా జరుపు కుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 01న ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది ప్రపంచ కుటుంబ దినోత్సవాన్ని జరుపు కుంటారు. కుటుంబాలకు సంబంధించిన సమస్యలపై అవగాహన పెంపొందించడానికి, కుటుంబాలను ప్రభావితం చేసే సామాజిక, ఆర్థిక మరియు జనాభా ప్రక్రియల జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఈ రోజు ఒక ఉపకరిస్తుంది. కుటుంబాలు ఒక దేశం నుండి మరొక దేశానికి, అలాగే ప్రతి జాతీయ సమాజంలో విభిన్న రూపాలు, లక్షణాలను కలిగి ఉంటాయి. కుటుంబాలు వ్యక్తిగత ప్రాధాన్య తలు, సామాజిక పరిస్థితుల వైవిధ్యాన్ని తెలియ జేస్తాయి. భూమిపై ఒక గ్లోబల్ కుటుంబం అంటే వసుధైక కుటుంబంగా అందరూ శాంతి, సామరస్యంతో జీవించాలనే ఆలోచనను ప్రోత్సహించమే ఈ వంబర్ 1997లో, ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కొత్త సహస్రాబ్ది మొదటి సంవత్సరం (2000) ప్రపంచ పిల్లల కోసం శాంతి మరియు అహింస సంస్కృతి కోసం అంతర్జాతీయ దశాబ్దాన్ని ప్రారంభించాలని ఒక ప్రకటన చేసింది. ఆ సందరరేగా "శాంతి యొక్క ఒక రోజు"గా ప్రకటించ బడింది. అలా గ్లోబల్ ఫ్యామిలీ డేతో పాటు, జనవరి 01ని ప్రపంచ శాంతి దినోత్సవంగా కూడా పాటిస్తారు. కుటుంబం అంటే ఒకే గ ృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్న వారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. భారతీయ సంస్కృతికి, సంప్రదా యాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. రక్త సంబం ధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు ఇమిడి ఉన్నాయి. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగా యనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అంద రిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉంటే ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదం డ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మర దళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్ర తో కళకళలాడే ఉమ్మడి కుటుం బాలు సిరి సంపదల నిల యాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్న పుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుం బాలు వారివే అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించి నప్పటికీ వంశవ ృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబాన్ని అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకో వడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించు కునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విఛిన్నమయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివ ృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు, రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో కేవలం ఫోన్ లోనో, మొబైల్లోనో యోగక్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశ యోక్తి కాదు. అనేక కుటుంబాలు వ్యక్తిగత కారణాలతో విఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించు కునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విఛిన్నమయ్యాయో అర్థం చేసు కోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహా లిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసు లోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కని పించే దృశ్యం. కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖ శాంతులు నెలకొల్పడం కోసం స్వఛ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాల్సి ఉంది.

# పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

## విభజన చట్టం ప్రకారం వస్తువుల పంపిణీ




**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం):** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్ పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రాకి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్రపరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

మహాత్ముని అంతరంగికుడు

# మహదేవ్ దేశాయ్

**జనవరి 1...మహదేవ్ దేశాయ్ జయంతి**



మహదేవ్ దేశాయ్ పేరు చాలా మందికి తెలియక పోవచ్చు. ఈ తరం వారికి ఈ పేరు అపరిచితమై ఉండవచ్చు. జాతిపిత మహాత్మాగాంధీ సేవకోసం సర్వం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి. అంతకన్నా అంతరంగికుడు. ఆయన లేకుండా మహాత్ముని జీవితం గురించి సంపూర?ంగా తెలిసేది కాదంటే అతిశయోక్తి కాదేమో. ఆయన ఆయన మహాత్మా గాంధీ యొక్క వ్యక్తిగత కార్యదర్శి. గాంధీకి సంబంధించిన ప్రతి విషయం ఆయనే స్వయంగా దేశాయే చూసేవారు. మహదేవ్ దేశాయ్ (1 జనవరి 1892-15 ఆగస్టు 1942) భారత స్వాతంత్ర్య సమర యోధులు, రచయిత. మహదేవ్ దేశాయ్ 1892 జనవరి 1 న గుజరాత్ లోని సూరత్ జిల్లాలో సారస్ అనే గ్రామంలో ఉపాధ్యాయుడైన హరిభాయి, జన్మాబెన్ దంపతులకు జన్మించారు. 13 సంవత్సరాల వయసులో మహాదేవ్ దుర్గాబెన్ ను వివాహ మాడారు. ఆయన సూరత్ ఉన్నత పాఠశాల, ముంబయిలోని ఎలిఫేన్‌స్టోన్ కాలేజిలో చదివారు. ఆయన బి.ఎ పట్టభద్రుడు. మహదేవ్ దేశాయ్ మొదటిసారి 1915 లో గాంధీని కలిసారు. దేశాయ్ 1917లో సబర్మతీ ఆశ్రమంలో ఆయన భార్య దుర్గాబెన్‌తో పాటు చేరు. ఆ సంవత్సరం చంపారన్ ఉద్యమం జరిగింది. ఆయన డిసెంబర్ 13,1917 నుండి ఆగస్టు 14,1942 వరకు ఆయన మరణించే తేదీ ముందురోజు వరకు ఒక డైరీని నిర్వహించారు. దానిలో ఆయనకు మహాత్మాగాంధీ సాన్నిహిత్యం గురించి వ్రాసారు. బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని 1919లో అరెస్టు చేసినపుడు గాంధీజీ తన వారసునిగా దేశాయ్ ను ప్రకటించారు. దేశాయ్ మొదటిసారి 1921 లో అరెస్టు కాబడి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించారు. ఆయన 25 సంవత్సరాలపాటు గాంధీజీకి వ్యక్తిగత కార్యదర్శిగా ఉన్నారు. ఆయన నిజానికి గాంధీకి హెూం, విదేశాంగ కార్యదర్శి. ఆయన ప్రతీ విషయాన్ని నిర్వహించేవారు. అన్ని యేర్పాట్లు చేసేవారు. ఆయన కార్యాలయాన్ని ఒక అతిథి గృహంగా, వంటగదిగా నిర్వహించే వారు. ఆయన అనేక మంది అతిథులను చూసేవారు. గాంధీజీ కంటే ముందే వేకువ జామున లేచేవారు. రెండవది గాంధీతో నిరంతరం గడపేవారు. ఆరోజు జరిగిన విషయలను డైరీలో నమోదు చేసేవారు. 1920 లో మోతీలాల్ నెహ్రూ తన వార్తాపత్రిక అయిన ఇండిపెండెంట్ ను అలహాబాద్ నుండి నడపడానికి గాంధీ నుండి మహాదేవ్ దేశాయ్ సేవలను కోరారు. ఇండిపెండెంట్ ప్రింటింగ్ ప్రెస్‌ను బ్రిటిష్ ప్రభుత్వం జప్తు చేసిన తరువాత చేతితో వ్రాసిన సైక్లోస్టైల్ వార్తాపత్రికను బయటకు తీసుకురావడం ద్వారా దేశాయ్ ఒక సంచలనాన్ని సృష్టించారు దేశాయ్. 1921 లో దేశాయ్‌ను తన రచనలకు ఒక సంవత్సరం కఠినమైన జైలు శిక్ష విధించారు. దేశాయ్ 1924 లో నవజీవన్ సంపాదకుడిగా బాధ్యతలు స్వీకరించారు. 1925 నుండి గాంధీ ఆత్మకథ, యంగ్ ఇండియాలో దాని సీరియల్ ప్రచురణ కోసం ఆంగ్లంలోకి అనువాదం ప్రారంభించారు. మరుసటి సంవత్సరం ఆయన సత్యాగ్రహ ఆశ్రమ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ అయ్యారు. నవజీవన్ లో ప్రచురించిన తన వ్యాసానికి గుజరాతీ సాహిత్య పరిషత్ నుండి బహుమతిని వచ్చింది. ఆయన సర్దార్ పటేల్‌తో కలిసి బార్డోలి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. గుజరాతీలోని సత్యాగ్రహ చరిత్రను వ్రాసారు. దీనిని అతను ఆంగ్లంలోకి ది స్టోరీ ఆఫ్ బార్డోలిగా అనువదించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఆయన్ను అరెస్టు చేసి జైలులో పెట్టారు. కాని గాంధీ-ఇర్విన్ ఒప్పందాన్ని అనుసరించి, జైలు నుండి విడుదలయ్యారు. గాంధీతో పాటు మిరాబెన్, దేవదాస్ గాంధీ, ప్యారేలాల్ లతో కలిసి రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యాడు. కింగ్ జార్జ %ఎ% ను కలిసేందుకు వెళ్ళిన గాంధీతో పాటు వెళ్ళిన ఏకైక వ్యక్తి ఆయన. 1932 లో దేశాయ్‌ను మళ్లీ అరెస్టు చేసి గాంధీ, సర్దార్ పటేల్‌తో కలిసి జైలుకు పంపారు. 1933 లో విడుదలైన తరువాత, ఆయన్ను తిరిగి అరెస్టు చేసి బెల్గాం జైలులో అదుపులోకి తీసుకున్నారు. జైలులో ఉన్న ఈ సమయంలోనే ఆయన "గీత ప్రకారం గాంధీ" పుస్తకాన్ని రాశారు. ఇది ఆయన మరణానంతరం 1946 లో ప్రచురించ బడింది. దేశాయ్ 1939 లో రాక్‌కోట్, మైసూర్ రాచరిక రాష్ట్రాలలో ప్రజల ఉద్యమాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. 1940 వ్యక్తిగత సత్యాగ్రహ సమయంలో సత్యాగ్రహాలను ఎన్నుకునే బాధ్యతను తీసుకున్నారు. దేశాయ్ యొక్క చివరి జైలు శిక్ష 1942 ఆగస్టు 8 నాటి క్విట్ ఇండియా ప్రకటన తరువాత జరిగింది. ఆయన 1942 ఆగస్టు 9 ఉదయం అరెస్టు చేయబడ్డారు. ఆరు రోజుల తరువాత భారీ గుండె పోటుతో మరణించే వరకు గాంధీతో పాటు అగా ఖాన్ ప్యాలెస్‌లో ఉన్నారు. ఆగస్టు 15 1942 న ఉదయం మరణించేటప్పుడు దేశాయ్‌కు 51 సంవత్సరాలు. గాంధీజీ స్వయంగా దేశాయ్ భౌతిక కాయానికి స్నానం చేయించారు. ఆ పాలెస్ మైదానంలో ఆయనను దహనం చేసారు. ఆ ప్రదేశంలో ప్రస్తుతం ఆయన సమాధి ఉంది. భారత తపాలా శాఖ దేశాయ్ గౌరవార్థం 1983లో తపాలా బిళ్ళపై ఆయన బొమ్మను ముద్రించింది. మహదేవ్ దేశాయ్ గౌరవార్థం ఆయన పేరుతో మహదేవ్ దేశాయ్ సమాజసేవ మహావిద్యాలయ, గురజాత్ విద్యాపీఠ్ యొక్క సైన్స్, ఆర్ట్స్ విభాగం ఆయన పేరుతో నామకరణం చేసారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్,
ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్....
9440595494

అవని

# మోసంబి జ్యూస్‌ను అంత తేలిగ్గా తీసుకోవద్దు...

మనకు మార్కెట్‌లో అన్ని వేళలా లభించే పండ్లల్లో మోసంబి కూడా ఒకటి. దీనిని స్వీట్ లైమ్, బత్తాయి అని కూడా పిలుస్తారు. ఇది చూడడానికి నారింజ లాగా ఉన్నప్పటికీ దీని తొక్క మందం గా ఉండడంతో పాటు లోపల గింజలు కూడా ఎక్కువగా ఉంటా యి. మోసంబిలను నేరుగా తినడానికి బదులుగా వీటితో ఎక్కు వగా జ్యూస్ లను తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. ఈ జ్యూస్ లో ఆమ్లత్వం తక్కువగా ఉండడం వల్ల కొద్దిగా తీపి రుచిని కలిగి ఉంటాయి. మోసంబి జ్యూస్ లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. వీటిని ఆహారంలో భాగంగా చేసుకో వడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొంద వచ్చు. మోసాంబి జ్యూస్ ను తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.



**విటమిన్ సి..**
మోసంబి జ్యూస్‌లో విటమిన్‌సి ఎక్కువగా ఉంటుంది. మన శరీరంలో విటమిన్ సి నిల్వ ఉండదు. రోజువారీ శరీర అవసరాలకు తగ్గట్టు రోజూ ఒక గ్లాస్ మోసంబి జ్యూస్‌ను తీసుకోవడం వల్ల విటమిన్ సి లోపం రాకుండా ఉంటుంది. మోసంబి జ్యూస్ డిటాక్సిఫికేషన్ ఏజెంట్ గా కూడా పని చేస్తుంది. దీనిని తాగడం వల్ల శరీరంలో ఉండే విష పదార్థాలు తొలగిపోతాయి. శరీరం శుభ్రపడుతుంది. మోసంబి జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్‌ల బారిన పడకుండా కాపాడడంలో కూడా మోసంబి జ్యూస్ మనకు సహాయపడుతుంది. మోసంబి జ్యూస్ ను తీసుకోవడం వల్ల జలుబు నుండి త్వరగా ఉపశమనం కలుగుతుంది. జలుబుతో బాధపడే వారు మోసంబి జ్యూస్ ను తీసుకోవడం వల్ల జలుబు తీవ్రతతో పాటు జలుబు లక్షణాల నుండి కూడా ఉపశమనం కలుగుతుంది. మోసంబి జ్యూస్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తాగడం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ప్రేగులు ఆరోగ్యంగా ఉంటాయి. మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. ఈ జ్యూస్ ను తాగడం వల్ల విటమిన్ సి లోపం రాకుండా ఉంటుంది. దీంతో చిగుళ్ల నుండి రక్తంకారడం, గాయాలు మానకపోవడం, అలసట, దద్దుర్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఇక తిమ్మిర్లు వంటి సమస్యలతో బాధపడే వారు మోసంబి జ్యూస్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ముఖ్యంగా ఆటలు ఆడే వారు ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఎముకల ఆరోగ్యానికి కూడా మోసంబి జ్యూస్ సహాయపడుతుంది. ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

**కళ్ల ఆరోగ్యానికి..**
మోసంబి జ్యూస్ ను తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. కళ్ల ఇన్ఫెక్షన్ లు, కంటి శుక్లాలు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. చర్మ సమస్యలను నివారించడంలో కూడా మోసాంబి జ్యూస్ మనకు సహాయపడుతుంది. ఈ జ్యూస్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఈ జ్యూస్ బ్లీచింగ్, క్లెన్సింగ్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. దీంతో మచ్చలు, పిగ్మెంటేషన్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అంతేకాకుండా ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో చర్మంపై ముడతలు కూడా తగ్గుతాయి. వ ృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల వ్యర్థాలు తొలగిపోతాయి. కనుక మొటిమలు కూడా రాకుండా ఉంటాయి. జుట్టు ఆరోగ్యానికి కూడా మోసంబి జ్యూస్ దోహదపడుతుంది. ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల జుట్టు పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన, బలమైన జుట్టును మనం సొంతం చేసుకోవచ్చు. ఈ విధంగా మోసంబి జ్యూస్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

# ప్రోటీన్ పౌడర్... మంచిదేనా?



ఆరోగ్యవంతులైన వ్యక్తులు ప్రొటీన్ సప్లిమెంట్ల మీద ఆధారపడక పోవడమే మంచిది. ఆహారం ద్వారా ప్రొటీన్ అందేలా చూసుకో వాలి. భోజనంలో మనకు సరిపడా ప్రొటీన్ దొరుకుతుంది. అయితే ఈ విషయంలో శాకా హారులు, మాంసాహారుల మధ్య కొంత తేడా ఉంది. శాకాహారులు ప్రొటీన్ కోసం పాలలో కలుపుకొనే పొడులు, ఇతర షేక్‌ల మీద ఆధారపడొచ్చా. ఇలాంటివి ఆరోగ్యానికి మంచివేనా? ఆరోగ్యవంతులైన వ్యక్తులు ప్రొటీన్ సప్లిమెంట్ల మీద ఆధారపడక పోవడమే మంచిది. ఆహారం ద్వారా ప్రొటీన్ అందేలా చూసుకోవాలి. భోజనంలో మనకు సరిపడా ప్రొటీన్ దొరుకుతుంది. అయితే ఈ విషయంలో శాకా హారులు, మాంసాహారుల మధ్య కొంత తేడా ఉంది. దీన్నే 'బయో అవైలబిలిటీ' అంటారు. అంటే, మనం తినే ఆహారం నుంచి మన శరీరం శోషించుకునే ప్రొటీన్ ఎంతన్నది ఇది సూచిస్తుంది. పప్పులు, గింజల్లో ఫైటేట్‌గా పిలిచే ఒక పదార్థం ఉంటుంది. ఇది ప్రొటీన్ల శోషణను నిరోధిస్తుంది. ఈ ఇబ్బంది మాంసాహారంలో ఉండదు. కాబట్టి, ఆహారం నుంచి శాకాహారులు పొందే ప్రొటీన్ కన్నా.. మాంసాహారులు అందుకునేదే ఎక్కువ. పప్పులను నానబెట్టి ఆ నీళ్లను వంపేసినప్పుడు ఫైటేట్లు కొంత వరకు వెళ్లిపోతాయి. ఆ పప్పును ఉడికించుకుని తినడం వల్ల తగినంత ప్రొటీన్ పొందవచ్చు. సాధారణంగా సోయా, అలసందల తోపాటు మొల కెత్తిన గింజలు, పనీర్, బాదం, పాలలాంటి వాటిలో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. మన శరీరానికి..ప్రతి కిలో బరు వుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. మరీ ఎక్కువ శారీరక శ్రమ చేసేవారు 1 నుంచి 1.2 గ్రాములు తీసుకోవాలి. పది గ్రాముల బాదంలో సుమారు 2 గ్రాబీ కప్పు పప్పులో 3 నుంచి 4 గ్రాబీ 100 మిల్లీ లీటర్ల పాలలో 2 నుంచి 3 గ్రాబీ చొప్పున ప్రొటీన్ ఉంటుంది. శరీర బరువును బట్టి ప్రొటీన్ తీసుకోవాలి. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి.. పోషకాహార నిపుణులు బయటి సప్లిమెంట్లు సూచిస్తారు. ఏ కారణాల వల్ల అయినా వాడాలనుకుంటే, న్యూట్రిషనిస్ట్‌ను తప్పక సంప్రదించండి.

# ఈ చిట్కాలతో మలబద్ధకానికి చెక్



బిజీ లైఫ్‌లో ఆహార అలవాట్లు గజిబిజీగా మారడం, నిద్రలేమి, ఒత్తిళ్లతో మలబద్ధకం పలువురిని వెంటాడుతోంది. అనారోగ్యకర ఆహారం తీసుకో వడం, మద్య పానం వంటి అలవాట్లతో ప్రేవు ఆరోగ్యం దెబ్బతిని మలబ ద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు వేధిస్తుం టాయి. మలబద్ధకం దీర్ఘ కాలం కొనసాగితే అది పైల్స్ వంటి ఇతర అనారోగ్యాలకూ దారితీస్తుంది. మలబద్ధకాన్ని ఆరోగ్యకరమైన ఆహారం, మెరుగైన జీవనశైలితో అధిగమించ వచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మలబద్ధకాన్ని వంటింటి చిట్కాలతో నివారించవచ్చని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ లవ్‌నీత్ బాత్రా ఇన్‌స్టాగ్రాం పోస్ట్‌లో వెల్లడించారు. నీటిలో ఉసిరి కాయ రసాన్ని కలిపి ఉద యాన్నే తీసుకుంటే జీర్ణక్రియ సాఫీగా సాగుతుందని సూచించారు. గ్లాస్ పాలలో స్పూన్ నేయి కలుపుకుని తాగితే మలబద్ధకానికి చెక్ పెట్టవచ్చు. వీటితో పాటు పెరుగులో అవిసెగింజల పొడి కలుపుకుని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుందని, అవిసె గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారి స్తుందని ఆమె తెలిపారు. ఇక ఓట్స్‌ను తరచూ తీసుకోవాలని లవ్‌నీత్ బాత్రా సూచించారు. వేడి పాలలో టీస్పూన్ నేయి కలుపుకుని రాత్రి సమయంలో తీసుకుంటే మరుసటి రోజు ఉదయం మలబద్ధకం బాధించదని చెప్పారు.

## థాయ్ చికెన్ కర్రీ



**కావలసిన పదార్థాలు:** బోన్‌లెస్ చికెన్: పావు కిలో, అల్లం: ఓ ముక్క, ఉల్లిగడ్డ: ఒకటి, వెల్లుల్లి రెబ్బలు: పది, పచ్చిమిర్చి: రెండు, ధనియాలు: ఒక టీస్పూన్, జీలకర్ర: అర టీస్పూన్, నిమ్మగడ్డి: ఒక టీస్పూన్, కొత్తిమీర తురుము: కొద్దిగా, ఎండు మిరప: పది, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, తరిగిన బీన్స్: పావు కప్పు, క్యాలీఫ్లవర్ ముక్కలు: అర కప్పు, వంకాయలు: నాలుగు, కొబ్బరి పాలు: ఒక కప్పు, ఉప్పు: తగినంత. తయారీ విధానం: ఎండు మిరపకా యల్ని అరగంటపాటు నీటిలో నానబెట్టాలి. మిక్సీ జార్‌లో అల్లం, ఉల్లిగడ్డ ముక్కలు, ఆరు వెల్లుల్లి రెబ్బలు, ధనియాలు, జీలకర్ర, నిమ్మగడ్డి, కొత్తిమీర, నాన బెట్టిన ఎండు మిరపకాయలు వేసి కొద్దిగా నీళ్లుపోసి మెత్తగా గ్రైండ్ చెయ్యాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి నూనె వేడయ్యాక తరిగిన వెల్లుల్లి, పచ్చిమిర్చి వెయ్యాలి. బాగా వేగాక క్యాలీఫ్లవర్, వంకాయ ముక్కలు, బీన్స్, గ్రైండ్ చేసుకున్న కారం మిశ్రమం జోడించి నిమిషం పాటు వేయించాలి. దీంట్లో చికెన్, తగినంత ఉప్పు వేసి కొబ్బరిపాలు, ఒక కప్పు నీళ్ల పోసి సన్నని మంటపై అరగంట ఉడికించాలి. చివరగా కొత్తిమీర తురుము చల్లుకుంటే థాయ్ చికెన్ కర్రీ సిద్ధం.

## రైస్ కేక్



**కావలసిన పదార్థాలు :** ఇడ్లీ బియ్యం: ఒక కప్పు, అటుకులు: అర కప్పు, పచ్చికొబ్బరి తురుము: ఒక కప్పు, కొబ్బరి పాలు: ఒక కప్పు, చక్కెర: అర కప్పు, డ్రై ఈస్ట్: అర టీస్పూన్, నెయ్యి: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: చిటికెడు, జీడిపప్పు, కిస్మిస్: ఒక టేబుల్ స్పూన్ చొప్పున. తయారీ విధానం ఇడ్లీ బియ్యాన్ని బాగా కడిగి నాలుగు గంటల పాటు నానబెట్టాలి. అటుకులను ఒక గిన్నెలో పోసి అర కప్పు నీళ్లుపోసి బాగా నాననివ్వాలి. మిక్సీ జార్‌లో అటుకులు, నానిన బియ్యం, కొబ్బరి తురుము, చక్కెర, ఈస్ట్ వేసి కొబ్బరిపాలు పోస్తూ మెత్తగా గ్రైండ్ చెయ్యాలి. ఈ మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని గంటపాటు పక్కనపెట్టాలి. బాగా పులిసిన ఆ మిశ్రమంలో చిటికెడు ఉప్పు వేసి కలగలపాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి నెయ్యివేసి జీడిపప్పు, కిస్మిస్ వేయించి పక్కనపెట్టాలి. స్టవ్‌మీద ఆవిరి గిన్నెపెట్టి నీళ్లుపోసి వేడి చెయ్యాలి. పిండి మిశ్రమాన్ని నెయ్యి రాసిన వెడల్పాటి గిన్నెలో పోసి ఆవిరిపై 20 నిమిషాలపాటు ఉడికించాలి. పైనుంచి వేయించిన డ్రైఫ్రూట్స్ వేసుకుంటే నోరూరించే వట్టాయప్పం సిద్ధం.

మార్కెట్

### గిగ్ వర్కర్ల సమ్మె వేళ ప్రోత్సాహకాలు పెంచిన

# స్విగ్గీ, జొమాటో!

గిగ్ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె నేపథ్యంలో డెలివరీ ఏజెంట్లకు స్విగ్గీ, జొమాటో ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించాయి. ఏడాది చివరిరోజున కార్యకలాపాలకు ఆటంకం కలగకూడదన్న ఉద్దేశంతో ప్రోత్సాహకాలను పెంచాయి. పని పరిస్థితులు, సామాజిక భద్రత వంటి అంశాలపై గిగ్ వర్కర్లు సమ్మెకు దిగిన వేళ.. ఆయా కంపెనీలు ఈ ప్రకటన చేయడం గమనార్హం. సాధారణ రోజుల కంటే పండగ, ప్రత్యేక రోజుల్లో ఆర్డర్లు పెద్ద సంఖ్యలో వస్తుంటాయి. డిసెంబర్ 31 సాయంత్రం కూడా ఈ సంఖ్య ఎక్కువగా ఉంటుంది. దీంతో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల మధ్య పనిచేసే వర్కర్లకు ఒక్కో ఆర్డర్‌కు రూ.120-150 చెల్లిస్తామని జొమాటో పేర్కొంది. ఈ మేరకు వారికి సందేశాలు పంపిస్తోందని సమాచారం. ఆర్డర్, అందుబాటును బట్టి ఒక్కొక్కరూ సగటున రూ.3 వేలు ఆర్జించొచ్చని అందులో పేర్కొంటోంది. క్యాన్సిలేషన్లు, ఆర్డర్ తీసుకోకపోవడం వంటి వాటిపై పెనాల్టీలు కూడా విధించబోమని ఆ సందేశాల్లోని సారాంశం.ల స్విగ్గీ సైతం దాదాపు ఇదేతరహా ఆఫర్ ప్రకటించింది. డిసెంబర్ 31, జనవరి 1న పనిచేసే వర్కర్లు పెద్ద మొత్తంలో సంపాదించుకోవచ్చని సందేశాలు పంపిస్తోంది. సాయంత్రం 6 గంటల నుంచి 12 గంటల మధ్య పీక్ అవర్స్‌లో ఒక్కొక్కరూ గరిష'ంగా రూ.2వేలు సంపాదించొచ్చని తెలిపింది. డెలివరీ ఏజెంట్ల సమ్మె వేళ క్విక్ కామర్స్ సంస్థ జెప్టో సైతం ప్రోత్సాహకాలు పెంచినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. న్యూ ఇయర్ వేళ అమ్మకాలకు ఆటంకం కలగకూడదన్న ఉద్దేశంతో ఆయా సంస్థలు ఈ ప్రోత్సాహకాలు ప్రకటించినట్లు తెలుస్తోంది. దీనిపై స్విగ్గీ, జొమాటో, జెప్టో అధికారికంగా స్పందించలేదు.

**సేవలపై ఎఫెక్ట్..** దేశవ్యాప్తంగా డిసెంబర్ 25న ఒకసారి సమ్మె చేపట్టిన గిగ్ వర్కర్లు.. నేడు కూడా పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్ బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు ఈ సమ్మె జరుగుతోంది. దీంతో స్విగ్గీ, జొమాటో, జెప్టో, అమెజాన్ వంటి సేవలపై ప్రభావం పడినట్లు తెలుస్తోంది. మెరుగైన వేతనాలు, సామాజిక భద్రత వంటివి వర్కర్లు కోరుతున్నారు. 10 నిమిషాల్లో డెలివరీని పూర్తిగా రద్దు చేయాలని యూనియన్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.



# ఏజీఆర్ బకాయిలు...

## వొడాఫోన్-ఐడియాకు భారీ ఉపశమనం



అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలికాం కంపెనీ వొడాఫోన్-ఐడియాకు కేంద్ర క్యాబినెట్ భారీ ఊరట కల్పించింది. సర్దుబాటు చేసిన స్థూల ఆదాయా లకు (ఏజీఆర్) సంబంధించి రూ.87,695 కోట్ల బకాయిలను ఫ్రీజ్ చేసేం దుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మొత్తాన్ని 2032-41 మధ్య చెల్లిం చేలా వెసులుబాటు కల్పించింది. అంటే ఈ మొత్తాన్ని వొడాఫోన్ ఐడియా ఇప్పటికిప్పుడు చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ మద్దతు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వొడాఫోన్ ఐడియాకు ఇది ఊరట కల్పించే అంశం. మారటోరియం పీరియడ్‌కు గానూ బకాయిలపైనా వొడాఫోన్ ఐడియా వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. అంతేకాదు నిలుపుదల చేసిన బకాయిలను టెలికాం విభాగం పునః మదింపు చేస్తుంది. దీనిపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తుది నిర?యం తీసుకోనుంది. 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఏజీఆర్ బకాయిలు మాత్రం 2025-26 నుంచి 2030-31 మధ్య యథాతథంగా చెల్లించాల్సి ఉంటుంది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 49% వాటా ఉంది. దీంతో పాటు 20 కోట్ల మంది చందాదారులు ఈ నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నారు. వారి ప్రయోజనాలు, టెలికాం రంగంలో పోటీ ఉండాలన్న ఉద్దేశంతో కేబినెట్ ఈ నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ శుభవార్త ఉంటుందని మదుపర్లు ముందుగానే ఊహించారు. దీంతో బుధవారం వొడాఫోన్ ఐడియా షేర్లు 4 శాతం మేర పెరిగి రూ.12.50 వద్ద 52 వారాల గరిషా'న్ని తాకాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా నిర?యం వెలువడకపోవడంతో ఒక్కసారిగా పతనం అయ్యాయి. మొత్తం బకాయిల్లో కనీసం సగమైనా ప్రభుత్వం రద్దు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేశాయి. అంచనాలు అనుగుణంగా నిర?యాలు లేకపోవడంతో క్యాబినెట్ నిర?యం వెలువడిన వెంటనే వీఐ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. మధ్యాహ్నం 2.30 గంటల సమయానికి 15 శాతం నష్టపోయి రూ.10.25 శాతం వద్ద వొడాఫోన్ ఐడియా షేర్లు ట్రేడవుతున్నాయి.

# 2026కు ఆటో కిక్కు!



నూతన సంవత్సరంపై దేశీయ ఆటోమొబైల్ సంస్థలు గంపెడాశలు పెట్టుకున్నాయి. ఇప్పటికే పలు వాహనాలను విడుదల చేసి కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్న కంపెనీలు.. వచ్చే ఏడాది తొలి నెలలోనే అర డజనుకుపైగా అప్‌డేటెడ్, కొత్త వాహనాలను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థలైన మారుతి సుజుకీ, టాటా మోటర్స్, కియా, మహీంద్రాలు వీటిని అందుబాటులోకి తీసుకురాబోతున్నాయి. ఇందులో ఎస్‌యూవీలు, ఈవీ మాడళ్లు ఉన్నాయి. ఆ వివరాల్లోకి వెళ్తే..

**సెల్టోస్:** కొరియాకు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం కియా.. దేశీయ మార్కెట్లోకి సరికొత్త సెల్టోస్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. మధ్యస్థాయి ఎస్‌యూవీ మాడల్ అయిన ఈ సెల్టోస్‌ను కావాలనుకునేవారు ముందస్తుగా రూ.25 వేలు చెల్లించి బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. 1.5 లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు ధరను జనవరి 2న కంపెనీ ప్రకటించనున్నది.

**ఈ-విటారా:** దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మారుతి సుజుకీ తన పంథాను మార్చుకున్నది. ఇప్పటివరకు కేవలం పెట్రోల్, డీజిల్ వాహనాలపై దృష్టి సారించిన సంస్థ.. తాజాగా తన తొలి ఎలక్ట్రిక్ కారును అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఇప్పటికే ఆటో ప్రదర్శనలో చూపిన ఈ-విటారాను వచ్చే నెలలో మార్కెట్లో ప్రవేశపెట్టబోతున్నది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారును 49 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీతో తీర్చిదిద్దింది. సింగిల్ చార్జింగ్‌తో 543 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు.

**డస్టర్:**
ఫ్రెంచ్ ఆటో దిగ్గజం రెనాల్ట్.. మార్కెట్లోకి సరికొత్త డస్టర్‌ను తీసుకురాబోతున్నది. వచ్చే నెల చివర్లో అందుబాటులోకి రానున్న ఈ కారు 1.3 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో పరిచయం కానున్నది.

**కుషక్:** మార్కెట్లోకి మధ్యస్థాయి ఎస్‌యూవీ మాడల్ కుషక్‌ను విడుదల చేయబోతున్నది స్కోడా ఇండియా. పాత మాడల్‌ను మరింత ఆధునీకరించి విడుదల చేస్తున్నది. దీంట్లో పానోరమిక్ సన్‌రూఫ్, 360 డిగ్రీ పార్కింగ్ కెమెరా, లెవల్ 2 అడాస్ సిస్టమ్ తదితర నూతన ఫీచర్లున్నాయి.

**ఎక్స్‌యూవీ7ఎక్స్‌వో:** ఎస్‌యూవీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా మహీంద్రా తాజాగా ఎక్స్‌యూవీ7ఎక్స్‌వో మాడల్‌ను విడుదల చేయబోతున్నది. పూర్తి స్థాయిలో ఇంటీరియర్‌ను మార్చివేసిన సంస్థ.. ట్రిపుల్ డ్యాష్‌బోర్డ్ స్క్రీన్ లేఅవుట్, ముందుభాగంలో మెసేజ్ ఫ్రంట్ సీట్స్, వెనుకాల వెంటిలేటెడ్ సీట్స్, ఆరుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసింది.

**పంచ్:** మైక్రో-ఎస్‌యూవీ విభాగంలో మార్కెట్ వాటాను పెంచుకోవడానికి టాటా మోటర్స్ నయా పంచ్‌ను విడుదల చేస్తున్నది. పాతదాంతో పోలిస్తే కొత్త మాడల్‌ను అప్‌డేట్ చేసింది. దీంట్లో 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ ఉన్నాయి. సీఎన్‌జీ మాడల్ కూడా ఉండటం విశేషం. అలాగే పంచ్ ఈవీని సైతం అందుబాటులోకి తీసుకొస్తున్నది.

**గ్రావిటే:** కంప్యాక్ట్ ఎంపీవీ సెగ్మెంట్‌లోకి ప్రవేశించడంలో భాగంగా నిస్సాన్.. సరికొత్త గ్రావిటే మాడల్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఏడుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ కారు.. వచ్చే నెలలో దేశీయ పరిచయం అవుతున్నది.

# లాభాలతో 2025కి వీడ్కోలు..

## 546 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్



దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. నాలుగు రోజులుగా వరుస నష్టాలు చవిచూస్తున్న సూచీలు.. 2025 చివరి ట్రేడింగ్ సెషన్‌ను మాత్రం లాభాలతో ముగించాయి. ఓ వైపు విదేశీ మదుపర్ల విక్రయాలు కొనసాగుతున్నా.. మన మార్కెట్‌లో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. ఒక్క ఐటీ మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్లు నమోదయ్యాయి. దీంతో ఒక్కరోజులోనే మదుపర్ల సంపద రూ.4 లక్షల కోట్లు పెరిగింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.472 లక్షల కోట్ల నుంచి రూ.476 లక్షలకు కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 84,793.58 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,675.08) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 750 పాయింట్లకు పైగా లాభపడి 85,437.17 వద్ద గరిషా'న్ని తాకింది. చివరికి 545.52 పాయింట్ల లాభంతో 85,220.60 వద్ద ముగిసింది. నిఫ్టీ 190.75 పాయింట్ల లాభంతో 26,129.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.44 వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4321 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## అంబికా నుంచి రాగస్వర అగర్‌బత్తీ

అగర్‌బత్తీ పెట్టె తెరవగానే వేంకటేశ్వరస్వామి సుప్రభాతం వినిపించే ఉత్పత్తిని 'రాగస్వర సుప్రభాతం' పేరిట అంకుర సంస్థ అంబికా ఆరోగ్య విడుదల చేసింది. ఈ ఉత్పత్తిని అంబికా దర్బార్‌బత్తి డైరెక్టర్ అంబికా రామచంద్ర రావు అభివ ృద్ధి చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి ఈ అగర్‌బత్తీలను విడుదల చేశారు. పూజా మందిరంలో అగరుబత్తీల పెట్టె తెరవగానే సుప్రభాతం వినిపించడం కొత్త అనుభూతి కలిగిస్తోందని చినజీయర్ స్వామి తెలిపారు.. తమ ఉత్పత్తులపై కోట్ల మందికి ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచేలా కొత్త ఉత్పత్తిని తీసుకొస్తున్నామని అంబికా గ్రూపు సీఎండీ అంబికా క ృష? తెలిపారు. త్వరలోనే వారంలోని 7 రోజులకు సంబంధించిన దేవతా శ్లోకాలతో, ఏడు విభిన్న సువాసనలతో ప్యాక్‌లు విడుదల చేస్తామని రామచంద్రరావు చెప్పారు. రాగస్వర బ్రాండు ద్వారా ఏడాది కాలంలో రూ.100 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాలనేది లక్ష్యమని అంబికా ఆరోగ్య ఎండీ అంబికా కార్తీక్ తెలిపారు. శ్రీ వరమహాలక్ష్మి, సాయి శరణం ఉత్పత్తులు త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిన బాలాజీ నగర్ తండా యువకులు



**మహేశ్వరం డిసెంబర్ 31 ( నినాదం) :** కడ్తాల్ మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు పార్టీలో చేరిన వారి పేర్లు. పూరియా రమేష్ దశరథ్ శ్రీను హరి రాజు పాండు గోపాల్ లచ్చిరాం గణేష్ సేవ్య వాసుదేవ హరి లక్ష్మణ్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ ఈరోజు కడ్తాల్ మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ యువకులు కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ పార్టీలో చేరారు బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ కమ్లి బిచ్చ నాయక్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ సమక్షంలో చేరారు దశరథ్ నాయక్ మాట్లాడుతూ రాబోవు జడ్పిటిసి ఎంపిటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్ నాయకులు పాండు శ్రీను నాయకులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం




**అల్వాల్, డిసెంబర్ 31 (నినాదం):** కుల.మత. భేదాలు. తగవని ప్రజలందరూ సమానులే నని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు నిర్వహించే పౌర హక్కుల దినం రోజున అల్వాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిపాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సామరస్యంగా కలిసిమెలిసి ఉండాలన్నారు. పౌరులకు ప్రజలకు సమస్యలపై అవగాహన ఇప్పించారు. సమానత్వ హక్కు స్వేఛాహక్కు భారత రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మండలము డిప్యూటీ తహసిల్దార్ పృథ్వి మాట్లాడుతూ ప్రజలందరూ సామరస్యగా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ హక్కులకు భంగం కలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ. ఎస్టీ మెంబర్ దుంపల శరణగిరి,జిహెచ్ఎంసి ఏఎంసి హేమలత, ఆర్ ఐ రమ్యశ్రీ, శరణ్ గిరి, రాజు, పోచయ్య, నాగరాజు, లింగారెడ్డి, సాజిద్, అంజయ్య, జయరామారావు, పరమేష్ ,వీరమని, కమలమ్మ, పద్మ, పాల్గొన్నారు.

## మెట్రో రైలు ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మెట్రో రైల్ సౌకర్యం కల్పించుటకు గండిమైసమ్మ గారి వరకు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ కు సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ కలిసి వినతిపత్రం అందజేస్తూ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని మినీ ఇండియాగా పిలువబడే కత్బుల్లాపూర్ నియోజకవర్గం లక్షలాది కార్మికులతో ఉన్న ఈ పారిశ్రామిక వాడ వందలాది బస్తీలు,సుమారు 6 లక్షల ఓటర్లు, 15 మంది కార్పొరేటర్ల తో విస్తరించి ఉన్నదన్నారు. కూకట్పల్లి,మూసాపేట్ నుండి ఐ డి,యే,జీడిమెట్ల నుండి,అల్వాల్ వరకు,మెట్రో రైల్ పోడగించే విధంగా గండిమైసమ్మ నుండి బాలనగర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం కొరకై సంబంధిత అధికారులు, రాష్ట్ర ముఖ్యమంత్రితో, ప్రధానమంత్రి తో చర్చించాలని కోరారు. హెచ్,ఎంటి,కార్మాగారాన్ని పునరుద్ధరించుటకై 40 సంవత్సరాల క్రితం మూతపడ్డ ఏపీ టెక్స్టైల్ కార్మ గారం పునర్నిర్మించుటకై స%శీ%బదిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్, ఎం మదన్ గౌడ్,పెంటయ్య ముదిరాజ్, రామక ృష?,స్థానిక నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో చట్టాన్ని అతిక్రమిస్తే కఠినమైన చర్యలు : ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, డిసెంబర్ 31(నినాదం):** నూతన సంవత్సరం వేడుకల ద ృశ్య జిల్లాలో ముమ్మ రంగా వాహనాల , డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో 30 న రాత్రి నుండి తనిఖీలు ముమ్మరం చేసినట్లు చెప్పారు. హెచ్చరికలు ఖాతరు చేయకుండా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా అర్థ రాత్రి 12 గంటల వరకు పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్త ృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ సురక్షితంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు చేయడం జరిరుగుతోందని తెలిపిపారు. ఈ ముందస్తు తనిఖీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 1895 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేకుండా, నంబర్ ప్లేట్లు సక్రమంగా లేని 72 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా రహదారి భద్రతను ద ృష్టిలో ఉంచుకుని నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ సోదాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 102 మందిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పాత నేరసులు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని, ఇందులో భాగంగా 185 మందిని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీ చేసి వారి పూర్వపరాలను పరిశీలించినట్లు వివరించారు. నూతన సంవత్సర వేడుకల నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తూ, జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ డి.జే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదని, వేడుకలను నిర్వహించే యజమానులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలని, ప్రభుత్వం నిర్ణయించిన సమయ పరిమితులను ఖచ్చితంగా పాటించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం లేదా అతి వేగంతో వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలకు సహకరించి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె కోరారు.

## చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఘన అభినందనలు

### యాకుత్‌పురా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి



**మహేశ్వరం డిసెంబర్ 31 (నినాదం) :** హైదరాబాద్ జిల్లా చార్మినార్ జోనల్ సర్కిల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని బుధవారం చార్మినార్ సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాకుత్‌పురా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి కమిషనర్‌కు ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సన్మానిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన సామ స్వప్న సుందర్ రెడ్డి, యాకుత్‌పురా నియోజకవర్గంలో జనాభా మార్పులకు అనుగుణంగా ఏడు డివిజన్ల నుంచి పదవ డివిజన్ వరకు నియోజకవర్గ పునర్విభజన జరగడం హర్షణీయమని అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా అన్ని డివిజన్లలో ఓటర్ల సంఖ్య దాదాపు సమానంగా ఉండే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. అలాగే యాకుత్‌పురా నియోజకవర్గ పరిధిలో ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించడంలో కమిషనర్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివ ృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యాకుత్‌పురా నియోజకవర్గ అభివ ృద్ధికి పూర్తి స్థాయిలో క ృషి చేస్తామని, ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిశీలించి సకాలంలో పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, అభిమానులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొని కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, డిసెంబర్ 31 (నినాదం):** బిసి ఫెడరేషన్ కులాల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ కులాల ఫెడరేషన్ ప్రతినిధులు ఆయనను కలసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ బీసీ ఫెడరేషన్ కులాల సంబంధించిన జీవో నెంబర్ 9 నుఅసెంబ్లీలో ప్రస్తావించాలని బీసీ ఫెడరేషన్ సభ్యులు విశ్వబ్రాహ్మణ. గౌడ. రజక.నాయి బ్రాహ్మణ.వడ్డెర.శాలివాహన.వాల్మీకి. బోయ. బట్రాజ .మేదరి. గంగపుత్ర. మేర కల్లుగీత. బీసీ ఫెడరేషన్ కులాలకు సంబంధించిన అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలనిజీవో 9 ప్రకారం ఈ కులాల స్థితిగతులను కలెక్టర్ అధ్యక్ష తన మూడు నెలలకు ఒకసారి సమావేశ పరచి వాళ్ళ స్థితిగతులను తెలుసుకోవాలని జీవోలో ఉంది కానీ ప్రభుత్వాలు పట్టించుకోకుండా జీవో నెంబ ర్ 9 ని అసెంబ్లీలో ప్రస్తావించిఈ సామాజిక వర్గాలకు న్యాయం చేసే విధంగా మీరు మా కుల సంఘాల తరఫున మాట్లాడాలని జీవో నెంబర్ కాపీ 9 ని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల వారు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూఖచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తావిస్తా నని హామీ ఇచ్చారన్నారు. బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీకాంత్ చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మల్కాజ్గిరి మండల అధ్యక్షులు మల్కాజ్గిరి బీసీ ఫెడరేషన్ కులాల మల్కాజిగిరి కన్వీనర్ తెలంగాణ ఉద్యమ నాయకులు బంగారు మల్లేష్, చారి , బద్దం, రావుల అంజన్న ,గోపాల్ ముదిరాజ్, జగదీష్, చారి, శేఖర్ గౌడ్, రంప చంద్రమౌళి, రావుల అంజన్న కరీం భాయ్ ,ప్రభాకర్ రెడ్డి, చందు,రజక సంఘం నాయకుడు వెంకటేష శ్రీనివాస్, వడ్డెర సామాజిక వర్గం రాజు, బి ఆర్ ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి,జె ఎ సి వెంకన్న, ఫరీద్, బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు



**రాజేంద్రనగర్ డిసెంబర్ 31 (నినాదం) :** అక్ర నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు గురువారం శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లిలో సర్వేనెంబర్ 50లో వెలసిన అక్రమ నిర్మాణాలను తహసిల్దార్ రవీందర్ దత్తు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. సర్వేనెంబర్ 50లో మొత్తం అసైన్డ్ భూమి ఉంది. అయితే కొంతకాలంగా అక్రమార్కులు సుమారు 10 ఎకరాల స్థలాన్ని ఆక్రమించుకొని వివిధ నిర్మాణాలతో పాటు ఫ్రీ క్యాస్ట్ గోడలు నిర్మించారని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో భారీ పోలీసుల ను మోహరించి తాసిల్దార్ రవీందర్ దత్ ఆదేశాల మేరకు సిబ్బంది జెసిబిల సాయంతో కూల్చివేతలు చేపట్టారు. తహసీల్దార్ రవిందర్ దత్తు మాట్లాడుతూ. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రభుత్వ భూముల జోలికి వస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ నూతన సంవత్సర వేడుకలు



**అల్వాల్, డిసెంబర్ 31 (నినాదం) :** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో క్రైస్తవ మత పెద్దలు మర్యాదపూర్వకంగా కలుసుకుని క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి నియోజ కవర్గం ప్రజలందరికీ అందరికి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, సౌభ్రాత ృత్వం, సమానత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో లియోనార్డ్ మీఫర్, ఆర్క్ బిషప్ డాక్టర్ బి.ఆర్ మనీ, బిషప్ ఆశీర్వాదం, రెవరెండ్ జాకాప్ ప్రసాద్, తినకరన్ , నహేమ్, డేవిడ్ ఫ్రాంక్లిన్, మైకేల్, విన్సెంట్, ఆనంద్, , సోలోమన్ రాజు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్ డిసెంబర్ 31 (నినాదం):** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో ప్రజలకు ఆయురారోగ్యాలు, సంతోషం, సంపదలు ఒనగూరాలని శ్రీకాంత్ యాదవ్ ఆకాంక్షించారు. అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ సబ్బండ వర్గాల ప్రగతికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. 2026లో కష్టాలను అధిగమి స్తూ, అకుంఠిత దీక్షతో సుపరిపాలన కొనసాగిద్దామని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలు ఆశలు నెరవేరాలని ఆకాంక్షించారు.

## చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాజులరామారం చిత్తారమ్మ దేవాలయం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి జనవరి 23 నుంచి నిర్వహించే చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతర సమయంలో గుడి ఆవరణలో వీధి దీపాలతో పాటు ఫ్లడ్ లైట్ ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణలో భాగంగా అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా చూడాలని కోరారు. భక్తులకు వాటర్ ట్యాంకర్లతో మంచినీటిని అందించేలా ఏర్పాట్లు కల్పించాలన్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద జాతర్లలో చిత్తారమ్మ దేవాలయం జాతర ఒకటని, ప్రతి ఏడు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జాతరను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేద్దామని, త్వరలోనే అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి జాతర విజయవంతంకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి జాతరను జయప్రదం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కమిటీ సభ్యులు నరసింహ, కూన హరి గౌడ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, మాజీ పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్‌ను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయండి

**మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేత**



**జవహర్ నగర్, డిసెంబర్ 31 (నినాదం):** బ ృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ పురపాలక సంఘ పరిధిలో ఉన్న అంబేద్కర్ నగర్ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని జవహర్ నగర్ నాయకులు బుధవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుడు జింక నాగులు ముదిరాజ్ మాట్లాడుతూ చెన్నాపురం నుండి అంబేద్కర్ నగర్ వరకు సుమారు 50 కాలనీలు నెలకొని ఉన్నాయని వీరి జనాభా దాదాపు లక్ష పైచిలుకే ఉంటుందని ఇంతటి జనాభా కలిగిన ప్రాంతానికి ప్రత్యేకమైన డివిజన్ ఎంతో అవసరమన్నారు. ఓట్ల ప్రాతిపదికనే కాకుండా జనాభా ప్రాతిపదికను కూడా పరిగణలోకి తీసుకొని చెన్నాపురంను లేదా అంబేద్కర్ నగర్ ను ప్రత్యేకమైన డివిజన్ గా ఏర్పాటు చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత 30 ఏళ్లుగా జవహర్ నగర్ వెనుకబాటుతనానికి గురైందని అభివ ృద్ధికి ఆమడ దూరంలో జవహర్ నగర్ ప్రజలు నివసిస్తున్నారని, వెనుకబాటుతనానికి తోడు డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే కంపుతో ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారని, ఇటు డంపింగ్ వాసన అటు పవర్ ప్లాంట్ లో నుంచి వచ్చే శబ్ద కాలుష్యాలతో పొగతో చెన్నాపురం నుండి అంబేద్కర్ నగర్ వరకు విస్తరించి ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన శ్రీధర్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ ను ప్రత్యేక డివిజన్ గాఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడెల్లి సురేష్ ముదిరాజ్ ,సిద్దులు యాదవ్, శివకుమార్ గౌడ్, తదితరులు, అంబేద్కర్ నగర్, కొండవీటి రాయన్న కాలనీ, దొండ తోట, అయ్యప్ప కాలనీ, కెవిఎస్ఆర్ కాలనీ, ప్రగతి నగర్, క ృషా?నగర్ కాలనీ, చెన్నాపురం, బీజేఆర్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాల్లో ఘనంగా లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం

### చిన్నారులు తయారుచేసిన నమూనాలను తిలకించి ఆనందం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు






**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ హెూం జెండా వద్ద ఉన్న సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ రాజమణి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నర్సరీ నుండి రెండవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో వివిధ రకాల నమూనాలను, ప్రాజెక్టులు, చార్ట్ ను తయారు చేసి ప్రదర్శించారు. లేడ్ కానారేన్స్ కార్యక్రమానికి హాజరైన చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాల చిన్నారులు ప్రత్యేకంగా తయారు చేసిన నమూనాల వివరాలను వాటి ఉపయోగాలను, పాఠశాలలో వారు నేర్చుకున్న భాషా పరిజ్ఞానం గణితం పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత వంటి విషయాలపై ఉపాధ్యాయులకు, చిన్నారుల తల్లిదండ్రులకు నమూనాలు తయారు చేసి ప్రదర్శించిన చిన్నారులు వివరించారు. సిరి ఫీచర్ కిడ్స్ పాఠశాలలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ చిన్నారుల మేధస్సుపై ఒత్తిడి లేకుండా, ఆటపాటలతో విద్యనందించడంతోపాటు చిన్నారుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పాఠశాల డైరెక్టర్ రాజమణి క ృషా?రెడ్డి పేర్కొన్నారు. నర్సరీ నుండి రెండవ తరగతి వరకు చదివే అతిపిన్న వయసు చిన్నారులతో లెడ్ కానారేన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు సహకరించిన అధ్యాపక బ ృందాన్ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. అనంతరం చిన్నారులు తయారు చేసి ప్రదర్శించిన నమూనాలను, ప్రాజెక్టులు, చార్ట్ను తిలకించిన చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం చిన్నారుల అభ్యున్నతి కోసం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలు అభినందనీయమన్నారు. రానున్న కాలంలో తమ చిన్నారుల అభివ ృద్ధి కోసం మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి సూచించారు.



## పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 31 ( నినాదం ) :** కాప్రా సర్కిల్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాస్టర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాస్టర్లకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ సేవలో ముందుండే పాస్టర్లు ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాత ృత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాను ముందుకు వెళ్తున్నాను అని అన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కె. మహిపాల్ రెడ్డి, కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, క్రైస్తవ సంఘ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై ఏసీబీ అధికారుల నజర్

**ఉద్యోగికి బిగిసుకుంటున్న ఉచ్చు... ఫిర్యాదులతో ఏసీబీ కార్యాలయానికి బాధితులు**

**15 రోజుల్లో కొలిక్కి రానున్న ఏసీబీ విచారణ.?**




**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం)**

జమ్మికుంట మున్సిపాలిటీలో గత రెండు రోజుల క్రితం ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి కార్యాలయంలోని కీలక ఫైళ్లను తీసుకువెళ్లిన విషయం తెలిసింది. కార్యాలయంలో రికార్డులు సరిగా లేవని ముఖ్యంగా డీజిల్ వినియోగంపై ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయని ఔట్సోర్సింగ్ ఉద్యోగి పాత్ర ఈ విషయంలో కీలకంగా ఉందని అధికారులు పరోక్షంగా తెలిపారు. జెసిబి వాహనానికి రోజుకు 5000 రూపాయల డీజిల్ ఖర్చును చూపెట్టడం వెనుక అధికారులు లోతైన విచారణ చేస్తున్నారు. అంతేకాకుండా మున్సిపాలిటీలో నడవని వాహనాలకు కూడా డిజిల్ ఖర్చులు రాయడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగిపై అధికారులకు భారీ ఎత్తున ఫిర్యాదులు అందడంతో ఆ కోణంలో కూడా అధికారులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం.? ఔట్సోర్సింగ్ ఉద్యోగి సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న అధికారులకు అందులో ఉన్న మనీ ట్రాన్జక్షన్స్ చూసి ఆశ్చర్యానికి గురైనట్లు తెలిసింది. ఒక సామాన్య చిరు ఉద్యోగి కి లక్షల రూపాయల లావాదేవీలు జరగడం వెనక కారణాలు తెలుసుకోవడంలో అధికారులు నిమగ్నమైనట్లు విశ్వసనీయ సమాచారం. దీనితోపాటు పట్టణంలో ఆ ఉద్యోగి వ్యాపారుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు అతను చేస్తున్న వేధింపులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడానికి చాలామంది తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే అధికారులు దాడులు చేసిన అనంతరం కరీంనగర్ ఏసీబీ కార్యాలయానికి జమ్మికుంట పట్టణం నుండి బాధితులు ఫిర్యాదు చేయడానికి క్యూ కడుతున్నట్లు తెలుస్తుంది.

**ఎవరికి భయపడని నైజం ఆయన సొంతం.?**

జమ్మికుంట మున్సిపాలిటీలో అన్ని తానే నడిపిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఎవరికి భయపడక పోవడం ఎవరైనా తన మాట వినాల్సిందే అన్న చందంగా ఆయన ప్రవర్తన ఉండేది. గత ప్రభుత్వ హయాంలో జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన లావాదేవీల విషయంలో ఈ ఔట్సోర్సింగ్ పాత్ర కీలకంగా ఉంటుందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత పాలకవర్గంలో కూడా ఆయన చెప్పిందే విధంగా తన కార్యక్రమాలను విస్తరించి సిబ్బందిని సైతం ఇబ్బందులకు గురి చేస్తూ ఎదురు తిరిగిన వారిని హింసలకు గురి చేస్తూ వారిపై కఠినంగా వ్యవహరించే మనస్తత్వం ఆ అవుట్సోర్సింగ్ ఉద్యోగిది. ఆర్థిక బలంతో పాటు రాజకీయ నాయకుల అండదండలు అధికారుల ఆశీస్సులతో మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆయన తన పెత్తనాన్ని చెలాయిస్తూ జమ్మికుంట పట్టణంలో ఒక నియంత ల తయారయ్యాడు. అవుట్సోర్సింగ్ ఉద్యోగిపై ఏసీబీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించిన విషయం స్థానికంగా ఉన్న ప్రజలకు తెలియడంతో ఆ ఉద్యోగి లేకుండా ఉంటేనే జమ్మికుంట మున్సిపాలిటీ బాగుపడుతుందని చర్చ కొనసాగుతుంది. జమ్మికుంట మున్సిపాలిటీకి ఎంతోమంది కమిషనర్లు వస్తూపోతున్నప్పటికీ అందరూ కూడా ఆ ఉద్యోగి ని ఏమి చేయలేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

# న్యూ ఇయర్ వేడుకలు శృతి మించొద్దు

**నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కనవేన తిరుపతి**

**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం)**



హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణం లో అహ్లాదకరంగా జరుపుకోవాలని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కనవేన తిరుపతి తెలిపారు. ఈ కొత్త సంవత్సరం మీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరూ ప్రశాంతంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యువత కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడపకూడదని జరగరాని ప్రమాదాలు జరిగితే మీ కుటుంబం భారీ నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. అర్ధరాత్రి వరకు రోడ్లపై తిరిగి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని కన్నవారికి కట్టుకున్న వారికి కడుపుకోత కలిగించవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో స్నేహితులతో ఇంటివద్దే వేడుకలు జరుపుకుంటే సంతోషంగా ఉంటుందని ఆ సంతోషం మీ జీవితంలో మర్చిపోలేని ఘటన కావాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే పోలీసులు భారీ ఎత్తున జరిమానాలు విధించే అవకాశం ఉందని అంతేకాకుండా ప్రమాదాలు కూడా జరుగుతాయని వాటిని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఒక కంట కనిపెట్టుకుంటూ ఉండాలని సూచించారు. నష్టం జరిగిన తర్వాత బాధపడే కన్నా నష్టం జరగకుండా జాగ్రత్త పడటం అందరికీ మంచిదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ మా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ల బృందం పక్షాన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

## కళ్యాడపు ఆగయ్య కుటుంబానికి

# తెలుగుదేశం పార్టీ ఆర్థిక సహాయం

**జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**ఆగయ్య కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందజేత**

**కరీంనగర్, డిసెంబర్ 31(నినాదం)**




ఇటీవల మృతి చెందిన ఎన్టీఆర్ అభిమాని, తెలుగుదేశం పార్టీ కార్యకర్త, కరీంనగర్‌కు చెందిన కళ్యాడపు ఆగయ్య కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ ప్రకటించిన సహాయాన్ని పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, జాతీయ పార్టీ అధ్యక్షులు ప్రకటించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని కళ్యాడపు ఆగయ్య కుమారుడు కళ్యాడపు నరేష్, కోడలు కళ్యాడపు రవళి లకు బుధవారం ఎన్టిఆర్ భవన్‌లో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ, కళ్యాడపు ఆగయ్య ఎన్టిఆర్‌కు వీర అభిమానిగా, పార్టీలో కార్యకర్తగా క్రమశిక్షణతో పని చేస్తూ, ముక్కుసూటిగా మాట్లాడే వారని అన్నారు. ఆయన మృతి ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు. జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కళ్యాడపు ఆగయ్య కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారని, ఎన్టిఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని ప్రజాఅవసరాలకు అనుగుణంగా చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున 2014లో 15 మంది ఎమ్మెల్యేలు గెలుపొందగా అలాగే 2018లో ఇద్దరు ఎమ్మెల్యేలు గెలుపొందగా వీరందరినీ కేసీఆర్ తమ పార్టీలోకి తీసుకుని తెలుగుదేశం పార్టీయే తెలంగాణలో ఉండకూడదనే విధంగా ఆలోచించిన కేసీఆర్‌కు 2023 ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. కేసీఆర్ ఇప్పుడు మళ్లీ చంద్రబాబు , తెలుగుదేశం పార్టీ పేరు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుండటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కేసీఆర్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజల మనసులలో తెలుగుదేశం పార్టీ ఉందని అన్నారు. పార్టీ వల్ల లబ్ధి పొందిన నాయకులందరూ వెళ్లిపోయినా లక్షా 80 వేల మంది పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని వీరిలో రెన్యూవల్ చేసుకున్నవారు తక్కువ మంది ఉండగా కొత్త సభ్యత్వాలు తీసుకున్న వారు ఎక్కువ మంది ఉండటం గమనార్హమని అన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కావడం ఖాయమని అన్నారు. భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయనంతగా ఎన్టిఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవలందిస్తుండటం జరుగుతున్నదని అన్నారు. నారా లోకేష్ మొట్టమొదటిసారిగా 'కార్యకర్తల సంక్షేమ నిధి'ని ఏర్పాటు చేసి, ఇన్సూరెన్స్‌ను రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన ఈ కార్యక్రమాలను ఇతర పార్టీలు కూడా అనుసరిస్తున్నాయని రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసినప్పటికీ పరాయి దేశస్తులు అన్నట్లుగా బీఆర్ఎస్ నాయకులు తెలుగుదేశం పార్టీని, నాయకులను, కార్యకర్తలను చూపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనిని కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా తిప్పికొట్టాలని తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు నెల్లూరి దుర్గాప్రసాద్, జనగామ నర్సింగ్‌రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్, కరీంనగర్ పార్లమెంట్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలకు సర్వం సిద్ధం



**సందడిగా మారిన రంగుల, బేకరీ షాపులు**




**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం)**

నూతన సంవత్సర వేడుకలకు జమ్మికుంట పట్టణం లోని పలు దుకాణాలు జనంతో సందడిగా నెలకొన్నాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పట్టణంలో యువత మహిళలు ఉత్సాహంతో వేడుకలు జరుపుకోవడానికి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యంగా మహిళలు రంగవల్లుల కొనుగోలులో బిజీగా కనిపించారు. అలాగే పట్టణంలో బేకరీ షాపులు జనంతో సందడిగా మారాయి. మరొకవైపు వైన్ షాపుల ముందు ప్రజలు బారులు తీరి కనపడ్డారు. ఒకవైపు పోలీసుల ఆంక్షలు ఉన్నప్పటికీ పట్టణ ప్రజలు మాత్రం తగ్గేదేలే అన్న చందంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడానికి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. పలు బేకరీ షాప్ ల ముందు ఆఫర్లతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పోలీసుల సదస్సు**

**జగిత్యాల ప్రతినిధి. డిసెంబర్ 31 నినాదం**




పట్టణంలోని బీట్ బజార్ ప్రాంతంలో ఉన్న శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో. బుధవారం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ, రోజు రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనంలోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ అర్థం, వాటి ప్రాముఖ్యతను వివరించారు. రాబోయే రోజుల్లో సమాజానికి ఆదర్శంగా నిలిచేలా ప్రవర్తించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు ఫిరోజ్, జానకిరామ్‌తో పాటు పలువురు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రోడ్డు భద్రతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.



# వ్యవసాయ వనరులను వినియోగించుకోవాలి

**సేంద్రీయ వ్యవసాయాన్ని అవలంబించుకోవాలి**

**చైతన్య విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్యార్థులు**

**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం)**

హనుమకొండ చైతన్య విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ విద్యార్థులు మంగళవారం జమ్మికుంట మండలం లోని వావిలాల గ్రామంలో పి ఆర్ ఏ చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతం ఆవశ్యకత పై గ్రామీణ ప్రాంతంలోని రైతుల వద్దకు వెళ్లి ఏ పంటలు సాగు చేస్తారనేది. తెలుసు కోవడం జరిగింది. ఈ ప్రాంతంలో ఎక్కువగా వరి సాగు చేస్తారని తెలిపారు. వావిలాల గ్రామం మరియు ముఖ్య కూడలిలను డ్రాయింగ్ వేసి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ ప్రాంతంలో నీటి నిల్వ ఎక్కువగా ఉంటుంది. అందుకోసమే వరి సాగును ఎక్కువ చేస్తారని విద్యార్థులు తెలియజేశారు. పత్తి ఇతర పంటలు తక్కువగా సాగు చేస్తారు అదేవిధంగా వావిలాల గ్రామంలోని సమస్యల గురించి కూడా వివరించారు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ .మహేష్, విష్ణు వర్ధన్, అంజలి, గ్రామ సర్పంచ్ అర్జున్, స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ , సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు చైతన్య విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు వెంకటేష్, రాజ్ కుమార్, అభిషేక్, మోనిష్ జాన్ విక్టర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తహసిల్దార్‌ను సన్మానించిన నూతన సర్పంచ్

**వెల్గటూర్,డిసెంబర్31(నినాదం న్యూస్):**

మండలంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల హోరు ముగిసింది.మొన్నటి స్థానిక ఎన్నికల్లో వెల్గటూర్ గ్రామ సర్పంచ్‌గా బండమీది కవిత గోపి విజయం సాధించారు. మండల కేంద్రంలోని వివిధ శాఖల అధికారులను నూతన సర్పంచ్ బండమీది కవిత గోపి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో సత్కరించారు.బుధవారం రోజున నూతన సర్పంచ్ బండమీది కవిత గోపి స్థానిక తహసిల్దార్ శేఖర్, ఎంపీడీవో వెంకట్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్,గుమ్ముల సతీష్,బండారి రాజేందర్, ఎర్రోళ్ల అంబరీష్,గుమ్ముల వెంకటేష్,రామడుగు అభి,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం

**బుగ్గారం, డిసెంబర్ 31 (నినాదం):**



బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం నాడు ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ శ్రీమతి గట్టు శారద గంగారం ఈ సందర్భంగా సర్పంచ్ శారద మాట్లాడుతూ ఉపాధి హామీ అనేది నిరుపేద ప్రజలకు ఎంతగానో సహాయపడుతుందని. కష్టకాలంలో కూడా ఉపాధి హామీ డబ్బులు జీవనోపాధికి ఉపయోగపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు జూనియర్ సెక్రెటరీ సతీష్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం**

**రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్ చేయడం నిషేధం: ఎస్సై సతీష్**

**బుగ్గారం, డిసెంబర్ 31 (నినాదం)**



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలందరూ శాంతియుతంగా సురక్షితంగా వేడుకలు జరుపుకోవాలని ఎస్సై సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అతివేగంగా నడిపి ప్రమాదాలలో చిక్కుకోకూడదని అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని రోడ్లపై బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ సతీష్ అన్నారు అనుమతులు లేకుండా డీజే లు అధిక శబ్దాలు చేసే స్పీకర్లు పూర్తిగా నిషేధమని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్కులు నిర్వహించబడుతున్నవని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని బుగ్గారం మండల ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# నల్లగుంటపల్లి గ్రామ సర్పంచ్, కార్యవర్గానికి ఘన సన్మానం

**కరీంనగర్, డిసెంబర్ 31(నినాదం)**

తెలంగాణ లేబర్ యూనియన్ జిల్లా కార్యాలయంలో కరీంనగర్ రూరల్ మండలం నల్లగుంటపల్లి గ్రామ సర్పంచి వడ్లూరు అంజయ్య. ఉపసర్పంచి తమ్మినవేని రవీందర్ యాదవ్,వార్డ్ మెంబర్లులను,వడ్లూరి వనజ–సతీష్,వడ్లూరి వనిత ప్రశాంత్,విజ్జగిరి రాజు, అట్లా నరసయ్య యాదవ్, కాశి పాక శ్వేతా, రాజేందర్, అట్లా మమత ఎల్లయ్య యాదవ్, అమ్మిగల్ల శ్రీనివాస్,వార్డ్ మెంబర్లను ఘనంగా తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ, మాతోటి కార్మికులు సర్పంచి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ గా గెలిచినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, వారిని ఘనంగా సన్మానించారు. సమాజంలో గ్రామస్థాయి నుండి ఎదగాలని. కార్మికులను గుర్తించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియపరుస్తూ, మంచి పరిపాలన అందించాలని ప్రజలు మెచ్చుకునే పరిపాలన తీసుకురావాలని గ్రామ శాఖలో మీ వంతు సేవలు అందించాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాజ్ అన్నారు. జిల్లా అధ్యక్షులు కాశి పాక అజయ్ మాట్లాడుతూ, పూర్తిగా గ్రామంలో సేవ చేసినప్పుడే సంతృప్తి చెందుతుందని గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించాలని గ్రామంలో మంచి యువతను ఎంచుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోరి శ్రీనివాస్, మహిళా రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, జిల్లా నాయకులు జగజంబల లలిత, ముత్యం అశోక్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కార్మిక నాయకుడు గందే కొమురయ్య ముదిరాజ్, తడిగొప్పుల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బ్లూ బెల్స్ హైస్కూల్‌లో ఫ్యాన్సీ డ్రెస్‌ల పోటీలు

**కరీంనగర్, డిసెంబర్ 31(నినాదం)**

కరీంనగర్ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో గల బ్లూ బెల్స్ హై స్కూల్ నందు బుధవారం రోజున ఫ్యాన్సీ డ్రెస్ ల పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నటనా ప్రతిభను వెలికి తీయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ పోటీల్లో ప్రీ–ప్రైమరీ నుండి ప్రాథమిక తరగతుల వరకు విద్యార్థులు వివిధ పాత్రల వేషధారణలో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, రైతులు, పోలీస్, పర్యావరణ పరిరక్షణ పాత్రలు, జంతువులు, పక్షులు తదితర పాత్రలలో విద్యార్థులు ప్రదర్శించిన అభినయం అందరినీ అలరించింది.ప్రతి విద్యార్థి తన వేషానికి సంబంధించిన సందేశాన్ని ధైర్యంగా, స్పష్టంగా వివరించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో వేదిక భయం తొలగి, మాట్లాడే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ, ఇటువంటి సహపాఠ్య కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహద పడతాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.



# మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలి

**మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**

**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో కందికట్ల పద్మ వైష్ణవి బోటిక్ 2014లో ప్రారంభించి 12 సంవత్సరాలు అయిన సందర్భంగా బుధవారం 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎం.డి. ఆయాజ్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ధర్మారం కు చెందిన కందికట్ల పద్మ మెప్మా, జమ్మికుంట మున్సిపల్ చేయూతతో 5,000 రూపాయలతో మగ్గం వర్క్ ప్రారంభించి నేడు లక్షల రూపాయల ఆర్థిక ఉన్నతి సాధిస్తుందన్నారు. మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ, ఎంబ్రాయిడరీ ఫోటో ఫ్రేమ్ ల తయారీతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు కాటన్ క్లాత్ ల పై స్క్రీన్ ప్రింటింగ్ చేయడానికి అభినందించారు. వేలాది మందికి మహిళలకు స్టిచ్చింగ్ మగ్గం వర్క్ లో శిక్షణను ఇచ్చిందన్నారు. పద్మను స్ఫూర్తిగా తీసుకొని మహిళా సంఘాలకు చెందిన మహిళలు తాము చేపట్టిన ఉపాధి వ్యాపార రంగాల్లో ఉన్నతి సాధించాలన్నారు. మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, మే ప్మా నుంచి జ్యోతి పాల్గొన్నారు



# వార్డు సభ్యులకు సగర సంఘం నాయకుల సన్మానం

**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం)**

ఇటీవల జరిగిన గ్రామం పంచాతీ ఎన్నికల్లో వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో వార్డు సభ్యులుగా గెలిచిన పలువురిని కరీంనగర్ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో కుర్మిండ్ల మల్లయ్య సగర, కొత్తపల్లిలో గుంటి తిరుపతి, వల్బాపూర్ గ్రామంలో నలుబాల రాజేష్ వార్డు సభ్యులుగా గెలుపొందారు. కాగా వీణవంకలో వారికి శాలువా కప్పి, పూలమొక్క అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నలుబాల భిక్షపతి సగర, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, వీణవంక మండల అధ్యక్షుడు గుంటి అశోక్ సగర, శ్రీరాములపేట, కొత్తపల్లి గ్రామ శాఖల అధ్యక్షులు దేవునూరి రాజేందర్ సగర, గుంటి రాజయ్య సగర, నాయకులు బొడిపెల్లి తిరుపతి సగర, నలుబాల మధు సగర తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పనులు పూర్తి చేస్తేనే అభివృద్ధి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సకాలంలో పనులు పూర్తి చేసి ప్రారంభిస్తేనే ప్రజలకు అభివృద్ధి కన్పిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని పెండింగ్ లో ఉన్న పనులు పూర్తయిన పనుల శంకుస్థాపనలపై మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాల్టీకి ప్రభుత్వం 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని కొన్ని చోట్ల పనులు పూర్తి చేయడం జరిగిందని పూర్తి చేసిన పనులకు శంకుస్థాపనలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ల కు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టి సంవత్సరాలు గడుస్తున్న పూర్తి చేయడం లేదని అలాంటి కాంట్రాక్టర్ల కు 60సీ కింద నోటీసులు జారీ చేసి కాంట్రాక్ట్ రద్దు చేయాలని తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని ప్రమాదకరంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి మున్సిపాల్టీ ఆదాయం వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రత్యేక చర్యలు తీసుకొని ఆసుపత్రి ఆవరణలో సీసీ వేయాలని ,డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాల్టీ అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ప్రతి పనికి ఒక టైం లైన్ ను నిర్దేశించి ఒక అధికారిణి నియమించాలని నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థి ప్రతిభ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్టులో జంగేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పి.నితిన్ అనే విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. నితిన్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు అశోక్, మాథ్స్ ఉపాధ్యాయులు పి. సర్దార్ సింగ్ అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నితిన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి,సేవానాయక్, బీఎస్ రెడ్డి, బి, రాజేందర్, సీహెచ్ రవీందర్‌లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పిఆర్టియూ టీఎస్ కీలక పాత్ర

### తహసీల్దార్ ముప్పు కృష్ణ ప్రశంస



**నల్లబెల్లి, డిసెంబర్ 31(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్న సంఘం పిఆర్టియు టీఎస్ అని తహసీల్దార్ ముప్పు కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పి హెచ్ఎస్ నందిగామ ఉన్నత పాఠశలలో పిఆర్టియు టీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పిఆర్టియు క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేసి మండలంలో విద్యారంగ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పిఆర్టియు టీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్ మాట్లాడుతూ రానున్న నూతన సంవత్సరంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి కృషితో ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ఎంఈఓ అనురాధ, అంతర్జాతీయ మానవ హక్కుల వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, మండల పిఆర్టియు టీఎస్ అధ్యక్షుడు ఉడుత రాజేందర్, ప్రధాన కార్యదర్శి భానోత్ కృష్ణ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి. చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే. రామస్వామి, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, జాకీర్ హుస్సేన్, నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్‌తో పాటు ఉపాధ్యాయులు వెంకటయ్య, సంధ్యారాణి, సుచరిత, వెంకటకృష్ణ , సదాచారి తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూళనకే 'ఆపరేషన్ స్మైల్-12

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా 'ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి జిల్లా పోలీస్ శాఖ, కార్మిక శాఖ, మహిళా-శిశు సంక్షేమ శాఖ, చైల్డ్‌లైన్, విద్యాశాఖ, జిల్లా బాలల సంక్షేమ కమిటీ అధికారుల సమన్వయంతో ప్రత్యేకంగా రెండు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో హోటళ్ళు, ధాబాలు, దుకాణాలు, గ్యారేజీలు, పరిశ్రమలు, ఇటుక బట్టీలు, రోడ్డు పక్కన పనిచేస్తున్న ప్రాంతాలు, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో గుర్తించిన బాలలను వెంటనే మహిళా-శిశు సంక్షేమ శాఖ అధికారులకు, చైల్డ్‌లైన్ సిబ్బందికి అప్పగించి, సీడబ్ల్యూసీ ద్వారా పునరావాసం, విద్య వివిధ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా బాలల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టకుండా విద్యపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. బాలల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించాలని, ఎక్కడైనా బాలలు పనిలో ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు100 లేదా చైల్డ్‌లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## కులమత బేధాలను నిర్మూలించాలి : సర్పంచ్ సరిత




**మహదేవపూర్, డిసెంబర్ 31, (నినాదం):** కులమత బేధాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి సర్పంచ్ ఏల్పుల సరిత అన్నారు. బుధవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి పౌరుడికి సమాజంలో సమాన హక్కులు రాజ్యాంగం కల్పించిందని కులమత వర? భేదాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చట్టాలు అందరికీ సమానమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చన్న, రెవెన్యూ అధికారులు రఘు,, కార్యదర్శి స్వాతి, గ్రామ పాలనాధికారి రఘుపతి తో పాటు వాడు సభ్యులు పాల్గొన్నారు.

## మద్ది మేడారాన్ని సందర్శించిన ఎన్పీడీసీఎల్ డైరెక్టర్

### ఆలయ అభివృద్ధి, విద్యుత్ సౌకర్యాలపై సమీక్ష



**నల్లబెల్లి, డిసెంబర్ 31(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లె గ్రామ పరిధిలో ఉన్న మద్ది మేడారాన్ని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్ రావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలు, అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డీఈ హర్జీ నాయక్, ఏడీఈ జానకిరామ్ పాల్గొన్నారు. నాగరాజుపల్లె గ్రామ సర్పంచ్, ఎరుకల లలిత రఘునా బజ్జుతండ సర్పంచ్ జాటోత్ రవి చిన్న, అసరవెల్లి సర్పంచ్ రాజు, ఆలయ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, గుండ్లపహాడ్ మాజీ సర్పంచ్ కట్టయ్య, మామిండ్ల మోహన్ రెడ్డి, ఆలయ పూజారి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భన సందర్భంగా ప్రజాప్రతినిధులు మద్ది మేడారం ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 31(నినాదం) :** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన ఊర్లకొండ ఉప్పలయ్య (70) కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి కిందపడి తీవ్ర గాయాలు అయ్యి పరిస్థితి విషమంగా ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**మహదేవపూర్ డిసెంబర్ 31, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బెగ్లూర్ లో పొట్లపెల్లి భూలక్ష్మి ఇటీవల మృతి చెందగా దశదినకర్మ కు హాజరై వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉప సర్పంచ్ సదానందం, బుర్రి శివరాజ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కుల వివక్షతతోనే రూరల్ సీఐ సస్పెన్షన్

### చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

### కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్




**కోదాడ/నినాదం:** కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడలోఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల వివక్షతతోనే అసలు దోషిని విడిచిపెట్టి కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగమును సస్పెండ్ చేయటం సహించరానిదన్నారు.... కాంగ్రెస్ నేతలు సైతం ఈ అంశంపై నోరు మెదపడం లేదని ఇందుకు కారణం ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు.. బలమైన. సామాజిక వర్గం కనుకనే చిలుకూరు ఎస్సైని సస్పెండ్ చేయడం లేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గానికి బాధ్యత వహించే నేతలు సైతం ఇలా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు.. న్యాయం జరిగే వరకూ లలితమ్మ కుటుంబానికి ఎమ్మార్పీఎస్ దళిత సంఘాలకు తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి యూటీఎఫ్ కృషి

### యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలు ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితాదేవి



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 31(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ క్యాలెండర్ మరియు డైరీలను మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి యుటిఎఫ్ కృషి చేయాలని, ఉపాధ్యాయులు అంకితభావంతో మరింత ఎక్కువగా కృషి చేసి ఉన్నత ఫలితాలు సాధించాలని ,పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను మరోసారి అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు లింగా నాయక్, ప్రభాకర్ లు కార్యదర్శులు మురళీకృష్ణ మంగు సీనియర్ నాయకులు గోవర్ధన్, నిర్మల, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

## ఎస్సీ కాలనీ సమస్యలపై చర్చ, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టంపై విస్తృత అవగాహన



**నల్లబెల్లి, డిసెంబర్ 31 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో నందిగామ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని తహసీల్దార్ ముప్పు కృష? అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, నివాస, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర అంశాలపై గ్రామస్తుల అభిప్రాయాలను అధికారులు వినిపించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం (1989) ప్రాముఖ్యతను గ్రామస్తులకు సవివరంగా వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న వివక్ష, దౌర్జన్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా బాధితులకు తక్షణ న్యాయం, రక్షణ, పరిహారం లభిస్తుందని తెలిపారు. ఎటువంటి అన్యాయం జరిగినా భయపడకుండా పోలీస్, రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ఎంఈఓ అనురాధ మాట్లాడుతూ విద్యా హక్కు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలపై వివరించారు. ఎంఏఓ, రజిత మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించారు. డాక్టర్ ఆచార్య ఆరోగ్య హక్కులు, ప్రభుత్వ వైద్య సేవలపై మాట్లాడారు. ఏపీఎం సుధాకర్ పౌర సరఫరాలు, రేషన్ సంబంధిత అంశాలపై స్పష్టత ఇచ్చారు. నందిగామ గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ,గడ్డం సుభద్ర మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనలకు తావు లేకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బంది, గ్రామ వార్డు సభ్యులు, నందిగామ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం కర్తవ్య నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడిపి సంతృప్తికరమైన జీవితం గడపాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో పని చేసి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకతగా పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐ వి. రవీందర్, ఏఎస్ఐ డీసీఆర్బీ ఎన్ సాంబయ్యలను వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి, వారి విశిష్ట సేవలను ఘనంగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్ , అడ్మిన్ ఆర్ఐ రత్నం, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాది రెడ్డి, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యం కోసమే జాగృతి జనం బాట



**నూతనకల్,డిసెంబర్ 31 (నినాదం):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జాగృతి జనం బాట యాత్ర పోస్టర్ ను బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఈ యాత్రను సామాజిక చైతన్యం కోసమే చేపడుతున్నట్లు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే బాగుంటుందనే లక్ష్యంతో అనేక మంది ప్రాణ త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. ఈ యాత్ర నాలుగు నెలల పాటు కొనసాగుతుందని ఈ యాత్రలో భాగంగా ప్రజలందరి సలహాలు సూచనలు స్వీకరిస్తామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా తెలివైన వారని,వారికి అన్ని విషయాలు తెలుసని ఆమె పేర్కొన్నారు. జనవరి 3 న మండల కేంద్రంలో జాగృతి జనం బాట కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొంటారని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర ముఖ్య నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్, అంజిరెడ్డి,చిరంజీవి,యాదగిరి, యాకయ్య,రేణుక,నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్



**మహదేవపూర్ డిసెంబర్ 31, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని పాఠశాలలో గ్రామ సర్పంచ్ హసీనాబాను, ఉప సర్పంచ్ శ్రీజ లు పాఠశాల నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, పాఠశాల విద్య విద్యార్థులకు పునాది లాంటిదని ఎదగడానికి క్రమశిక్షణతో పాటు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని పాఠశాల యజమాన్యం శాలువా లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రాజ్ కుమార్ తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లగొండ కలెక్టర్‌గా చంద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ



**నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం):** నల్లగొండ జిల్లా కలెక్టర్ గా చంద్రశేఖర్ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బీ .చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తాను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీభవాని బిల్డింగ్ తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా వల్లాల రవి



**మిర్యాలగూడ, డిసెంబర్ 31 (నినాదం):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శ్రీ భవాని తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూనియన్ వర్కర్లకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు వల్లాల రవి మాట్లాడుతూ వర్కర్స్ అందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందజేస్తానని ప్రతి ఒక్కరూ సభ్యతము వెలౌర్ బోర్డు కార్డులు తీసుకొని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు పొందాలని కోరారు. అదేవిధంగా నూతన సంవత్సరం వేడుకలు వాళ్ల కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని రాత్రి వేళన తాగి డ్రైవింగ్ చేయ వద్దన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వల్లాల రవి. ఉపాధ్యక్షుడు నారోజు సత్యనారాయణచారి. కోశాధికారిగా కుంచం మైసయ్య, కంచి కేశవులు, జూకంటి సత్యం, కోడిరెక్కమల్లయ్య, బల్లెం అయోధ్య, జూకంటి సీతయ్య, రెడ్డి చర్ల సాయివరప్రసాద్, తాళ్లపల్లి నరసింహ, వాస హరి వసీం. మహేందర్ రెడ్డి, పగిళ్ల వెంకన్న, వెంకటేశ్వర్లు, పాల్వాయి యాదగిరి రెడ్డి, వేముల సుధాకర్. గుంజ లక్ష్మయ్య. కుంచం ఎల్లయ్య పాల్గొన్నారు.

# మంత్రిని విమర్శిస్తే సహించేది లేదు

### అభివృద్ధి చూసి ఓర్వలేక అసత్యపు ఆరోపణలు

### మంథని కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక



**మంథని డిసెంబర్ 31 (నినాదం):** తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులను విమర్శిస్తే సహించేది లేదని మంథని కాంగ్రెస్ నాయకులు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై మండిపడ్డారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వారి కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా అనుచిత వాక్యలు చేసిన పుట్ట మధుకు వ్యతిరేకంగా మంథని, రామగిరి, కమాన్పూర్ ముత్తారం మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డా.బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు మెంబర్ శశిభూషణ్ కాచే, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్లు కొత్త శ్రీనివాస్, ఇనగంటి భాస్కరరావు,మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ, మాజీ కౌన్సిలర్ కొలిపాక సుజాత, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, లద్నాపూర్ సర్పంచ్ రామచంద్రరావు, సీనియర్ నాయకులు మహేశ్వ రావు కోలేటి మారుతి మాట్లాడుతూ.....పుట్ట మధుకు రాజకీయ భిక్ష పెట్టింది దుద్దిళ్ళ కుటుంబం అని వారు అన్నారు. ఎంపీటీసీగా, జెడ్పిటిసిగా అనేక పదవులు అవకాశం కల్పించిన ఘనత దుదిల్ల కుటుంబానిదేనని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అలాంటి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడైనా, ఎన్నాడైనా ప్రెస్ మీట్‌లో కుటుంబ సభ్యులను ప్రస్తావించామా అనేది గుర్తుంచుకోవాలని తెలిపారు. రాజకీయాల్ని కుటుంబలను తీసుకురావద్దని హితవు పలికారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం తెస్తున్న నిధులను వారు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దుద్దిల్ల కుటుంబం అనుచిత వాక్యాలు చేస్తే యావత్తు తెలంగాణ సమాజం, కాంగ్రెస్ పార్టీ, మంథని నియోజకవర్గం ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఇప్పటికైనా పద్దతి మార్చుకోక పోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగిందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నూతన సర్పంచ్లు, బ్లాక్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్,నాలుగు మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, దుద్దిళ్ళ కుటుంబ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### పురాతన ఆచారాలతో

## ఆధ్యాత్మికత పెంపొందు తుంది

### ఆల్ఫోర్స్‌లో ఘనంగా హార్మోని వేడుకలు

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ డిసెంబర్ 31(నినాదం):** పురాతన పండుగలు భారతీయ సంస్క ృతిలో ప్ర ధానమైన స్థానాన్ని కలిగి ఉన్నాయని, సాంప్రదా యాలు, ఆచారాలతో ప్రజల్లో ఆధ్యాత్మికత పెం పొందుతుందని అలోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో పురాతన పండుగ యొక్క విశిష్టతను తెలుపుతూ కేజీ విద్యార్థులు హార్మోని పేరిట నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేక ఆ కర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో సైతం పురాతన పండుగల యొక్క విశిష్టతను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని ఆలోచన తో విద్యార్థులచే ప్ర త్యక్షంగా పండుగలు నిర్వహిస్తూ విద్యాబోధన చే స్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు నిషా?తులైన అ ధ్యాపకులచే విద్యా బోధన చేస్తూ విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడంతో పలు రంగాల్లో విద్యార్థులు రాటుదేలుతున్నారని అన్నారు. చదువుతోపాటు సాంస్క ృతిక, క్రీడారంగంలో ప్రత్యేకంగా శిక్షణ ఇ స్తున్నామన్నారు. పండుగలు యొక్క విశిష్టతను తెలుపుతూ విద్యార్థులు ప్రదర్శించిన తీరు ప్రత్యే క ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులచే చక్కటి ప్ర దర్శన ఇచ్చేలా ప్రోత్సహించిన అధ్యాపకులను అ ధినేత నరేందర్ రెడ్డి ప్రత్యేకంగాఅభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాప బ ృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

---

### ఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### -వైద్యులు సమయ పాలన పాటించాలి



**గోదావరిఖని, డిసెంబర్ 31 ,(నినాదం) :** గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రిలో వైద్యులు సమయ పాలన పాటిస్తూ విధులకు తప్పకుండా హాజరుకావాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జనరల్ ఆసుపత్రి లోని క్రిటికల్ కేర్, ఆర్థోపెడిక్ సర్జరీ బ్లాక్ లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదులు రాకుండా వైద్య సిబ్బంది సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాళ్ సింగ్, డాక్టర్ లు క ృపా బాయి,రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## శేషజీవితం సుఖమయం కావాలి



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 31,(నినాదం):** సుధీర కాలం సింగరేణిలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి సంస్థ పురోగభివ ృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులు ఉద్యోగ విరమణ తర్వాత శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని పలువురు అన్నారు. బుధవారం ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తూ రిటైర్ అయిన ఎస్వీ రావును తోటి కార్మికులు, అధికారులు పూలమాలతో సత్కారించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య, పిట్ సెక్రటరీ పూరా?కర్ నాయకులు పోతారాజు రవి, శ్రీకాంత్ రావు, శ్రీను, వెంకటయ్య, చిలుకపల్లి శ్రీనివాస్, కుమార్, రాఘవ రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

---

## ఆఫీస్ సబార్డినేట్ అబ్బాస్ సేవలు మరువలేనివి

### -ఎంఈవో ప్రభాకర్



**ధర్మారం డిసెంబర్ 31 ( నినాదం):** ఆఫీస్ సబార్డినేట్ గా గత నలభై ఏళ్లుగా పనిచేసి ఈ రోజు పత్తిపాక ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేస్తున్న మహమ్మద్ అబ్బాస్ సేవలు మరువలేనివని ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. బుధవారం రోజున ధర్మారం మండలం పత్తిపాక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ వ ృత్తిలో బాగమని అన్నారు. గత నలభై ఏళ్లుగా జూలపల్లి, ధర్మారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి,కార్యాలయాల్లో,అబ్బాపూర్, కొత్తూరు, పత్తిపాక పాఠశాలల్లో ఆఫీస్ సబార్డినేట్ గా ఉత్తమ సేవలను అందించిన అబ్బాస్ ను ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రభాకర్ అభినందించారు.కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు మాట్లాడుతూ బదిలీపై తమ పాఠశాలకు గత సంవత్సరం జులై లో వచ్చి ఎంతో అంకితభావంతో, సమయపాలన పాటిస్తూ, వ ృత్తి నిబద్ధతతో పనిచేశారన్నారు.తదుపరి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయబ ృందంతో పాటూ గతంలో పనిచేసిన పాఠశాలలనుండి, ఆఫీసులనుండి వచ్చిన అతిథులు, సన్మాన పత్రాలతో, శాలువా,మెమోంటోలతో ఘనంగా సన్మానం చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన న ృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ , ఉప సర్పంచ్ పూసాలమల్లేశం,వార్డు సభ్యులు రేచవేణి మహేష్, నరేష్, బద్దం సుజాత,పాఠశాల ఉపాధ్యాయులు సరిత, విఠల్, కృష్ణ మోహన మూర్తి, శారద పాల్గొన్నారు.

---

### ఓబిసి మండల మోర్చా

### అధ్యక్షుడిగా వడ్ల కొండ మహేష్

**సుల్తానాబాద్, డిసెంబర్ 31(నినాదం):** భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓ బి సి మో ర్చా సుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా గర్రెపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ మహేష్ గౌడ్ ను రా ష్ట్ర అధ్యక్షులు ఎస్ రామచంద్రరావు, జిల్లా అధ్య క్షుడు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు నియమిం చడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు కం దుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, బిజెపి బలోపేతానికి క ృషి చే స్తానని, నాపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన రా ష్ట్ర, జిల్లా, మండల బిజెపి శ్రేణులకు ప్రత్యేక క ృ తజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

---

## ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు స్వర్ణకార సంఘం కృతజ్ఞతలు



**గోదావరిఖని, డిసెంబర్ 31 (నినాదం) :** స్వర్ణకారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌ను బుధవారం మణికొండలోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర స్వర?కార సంఘం నాయకులు కలిసి క ృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచీకరణ ప్రభావంతో వ ృత్తులు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లినందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవ చారి ధన్యవాదాలు తెలిపారు. సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సంఘ నేతలు రాష్ట్ర స్వర?కార సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవ చారి, ప్రధాన కార్యదర్శి చెవురి వెంకటస్వామి, కార్యదర్శి సతీష్ చారి, సలహాదారులు గౌరోజు రత్నమాచారి,సహాయక కార్యదర్శులు కొక్కొండ రమేశ్ బాబు, గుగ్గిళ్ల రవీంద్రాచారీ, సుంకోజు పోతులూరి చారీ, వింజమూరి వెంకటాచారీ తదితరులు పాల్గొన్నారు.

---

## చిన్ననాటి మిత్రుల మానవత్వం

### -దస్తగిరి కుటుంబానికి అండగా

### కూతురు పేరుపై 52 వేల ఎఫ్‌డి



**గోదావరిఖని, డిసెంబర్ 31, (నినాదం) :** గోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్ స్వర్గీయ దస్తగిరి కు టుంబాన్ని ఆదుకునేందుకు ఆయ న చిన్ననాటి మిత్రులు ముందుకు వచ్చారు. సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ లో కలిసి చదు వుకున్న తోటి విద్యా ర్థులు దస్తగిరి కూతురు పేరుపై పోస్టాఫీస్‌లో రూ.52,000ల ఫిక్స్డ్ డిపాజిట్ చేసి, ఆ బాండ్‌ను కుమారుడు సమీర్‌కు అందజేశారు. అదనంగా కుటుంబానికి 50 కిలోల బియ్యం కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజేశం, రాజేంద్రప్రసాద్, సమ్మిరెడ్డి, రమేష్, అజయ్, శ్రీనివాస్, మల్లేష్, వెంకటరమణ, మంజు, శ్రీలక్ష్మి, రాజమణి తదితరులు పాల్గొన్నారు. కుటుంబానికి మరింత అండగా నిలుస్తామని వారు హామీ ఇచ్చారు.

---

# కలెక్టర్‌కు.. గులాబీల ఫిర్యాదు

### కమిషనర్‌పై చర్యలు తీసుకోండి

### మాజీ ఎమ్మెల్యే నోటీసులు లేకుండానే కూల్చివేతలు ఆరోపణ

### కలెక్టర్‌ను ఆశ్రయించిన కోరుకంటి చందర్



**గోదావరిఖని, డిసెంబర్ 31 ,(నినాదం) :** గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజక వర్గంలో చట్టాన్ని తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా దుకాణాల కూల్చివేతలు కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కూల్చివేతలకు కారణమైన రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆయన బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎలాంటి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా భారీగా కూల్చివేతలు జరుగుతున్నాయని అన్నారు. అంతేకాకుండా 43 మైసమ్మ గుళ్లను కూల్చివేసినా ఇప్పటివరకు ఎవరిలోనూ బాధ్యత నిశ్చయించలేదని ఆయన మండిపడ్డారు.చిరు వ్యాపారుల దుకాణా లను నోటీసులు ఇవ్వకుండా కూల్చివేసి, ఎలాంటి నష్టపరిహారం చెల్లించకపోవడంతో వారు రోడ్డున పడుతున్నారని చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడిన కమిషనర్ అరుణశ్రీపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆరెస్ నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు, మారుతి, నీరటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

### అభివృద్ధి దిశగా

## నూతన సర్పంచ్ మారం కొమురయ్య

### -దూళికట్ట గ్రామం అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి



**సుల్తానాబాద్, డిసెంబర్ 31(నినాదం):** కొత్తగా ఎన్నికైన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్ట నూతన సర్పంచ్ మారం కొమురయ్య అభివ ృద్ధి పనులపై ద ృష్టి సారించాడు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వ హించారు. ఈ గ్రామసభలో గ్రామంలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ, నీటి, కరెంటు, వీధి దీపాల సమస్య ల పరిష్కార దిశగా అడుగులు వేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందే చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ మారం కొమురయ్యతో పాటు ఉపసర్పంచ్ మిచినేని అండాల సత్యనారాయణరావు, గ్రామ కార్యదర్శి పున్నమయ్య, వాడు సభ్యులు, మహి ళా సంఘాల అధ్యక్షులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

## పాత పద్ధతిలోనే అవకాశాలు కల్పించాలి

### -వకీల్ పల్లి అధికారులకు టీబీజీకేఎస్ వినతి



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 31,(నినాదం):** పాత పద్ధతిలోనే ఆర్జీ-2 డివిజన్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులకు వేరే డివిజన్ కి బదిలీ చేయకుండా డివిజన్ లోనే సరేసే జనరల్ అసిస్టెంట్ గా అవకాశం కల్పించాలని కోరుతూ బుధవారం తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం వకీల్ పల్లి మైన పిట్ సెక్రటరీ వెంకటేష్ ఆధ్వర్యంలో మైన్ సేఫ్టీ ఆఫీసర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. తండ్రుల వారసత్వంగా పొందిన ఉద్యోగులను వేరే డివిజన్లో కేటాయిస్తే తల్లిదండ్రుల పోషణ, దూరబారంతో విధులకు సక్రమంగా హాజరుకాలేరని అన్నారు. యాజమాన్యం స్పందించి కొత్తగా విడుదల చేసిన సర్క్యూర్ ని రద్దు చేసి పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు. యూనియన్ కేంద్ర కమిటీ మెంబర్ రవితేజ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆరవింద్, జీవన్, రమేష్, కన్నారెడ్డి, నాగేష్, రంజిత్, రాజ్ కుమార్, గంగాధర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## జీవనోపాధి పై ప్రస్థావించడం అభినందనీయం




**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 31,(నినాదం):** రామగుండం నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల విస్తరణలో భాగంగా తాటి, ఈత చెట్లు కోల్పోయి ఉపాధి కరువై దుర్భర జీవనం సాగిస్తున్న గౌడ కులస్తుల జీవనోపాధి విషయాన్ని అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రస్థావించడం అభినందనీయమని సింగరేణి ప్రభావిత గ్రామాలైన వెంకట్రావు పల్లి, అల్లూరు, న్యూ మారేడుపాక, పెంచికల్ పేట్, పెద్దంపేట్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాచగోని దశరథం గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని సింగరేణి, ఎన్టిపిసీ, ఎఫ్.సీ.ఐ, కేశరాం సంస్థల విస్తరణలో గౌడ కులస్తుల జీవనదారమైన తాటి, ఈత చెట్లు లేకుండా పోయాయాని అన్నారు. గౌడ కులస్తుల దుస్థితిని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి, గౌడ్స్ జీవనోపాధి కొరకు సింగరేణి ద్వారా 40ఎకరాల భూమిని కేటాయిస్తే తాటి, ఈత వానలు పెంచి ఉపాధి పొందూతారని ఎమ్మెల్యే కోరడం ఆనందంగా ఉందన్నారు. ఇదే పట్టుదలతో కోరినటువంటి భూమిని కేటాయించే విధంగా క ృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యేకు తమ సంపూర్ణ మద్దతుతో పాటు రుణ పడి ఉంటామని పేర్కొన్నారు. జీవనోపాధి కోల్పోయి దయనీయస్థితిలో అరిగోస పడుతున్న గౌడ్స్ గురించి ప్రస్థావించిన ఎమ్మెల్యేకు గౌడ కులబంధావుల పక్షాన క ృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘ నాయకులు కోండ్ర సత్యనారాయణ గౌడ్,బండి వెంకట్ రాజం గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దాసరి శ్రీనివాస్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్, బాలసాని రవి గౌడ్, మార్క రాజు గౌడ్, బత్తిని స్వామి గౌడ్, కొండా శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సురేష్ గౌడ్, శరత్ గౌడ్ పాల్గొన్నారు.

---

### ఉద్యోగ జీవితంలో

## పదవీ విరమణ సహజం



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 31,(నినాదం):** సుధీర కాలం సింగరేణిలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి సంస్థ పురోగభివ ృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులు ఉద్యోగ విరమణ తర్వాత శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని పలువురు అన్నారు. బుధవారం ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తూ రిటైర్ అయిన ఎస్వీ రావును తోటి కార్మికులు, అధికారులు పూలమాలతో సత్కారించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య, పిట్ సెక్రటరీ పూరా?కర్ నాయకులు పోతారాజు రవి, శ్రీకాంత్ రావు, శ్రీను, వెంకటయ్య, చిలుకపల్లి శ్రీనివాస్, కుమార్, రాఘవ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఉద్యోగ జీవితంలో విరమణ తప్పనిసరి : డిఐఈఓ కల్పన



**మంథని డిసెంబర్ 31( నినాదం):** ఉద్యోగుల జీవితంలో పద వీ విరమణ అనేది తప్పనిసరిని పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కల్పనా అన్నారు. బుధవారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం పదవి విరమణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సయ్యద్ సలీం 30 సంవత్సరాలకి పైగా ఉపాధ్యాయ, అధ్యాపక జీవితంలో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో నిలవడానికి కారణమయ్యారన్నారు. విధుల్లో అందరితో సరదాగా ఉంటూనే విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిని క్రమశిక్షణలో పెట్టడంలో ముందుంటారన్నారు. తమతో ఎన్నో ఏళ్ళుగా కలిసి పనిచేసిన సలీం సార్ తమ విధుల నుండి దూరం అవుతున్న బాధ ఎంతో ఉంటుందని ఆయన తన శేష జీవితాన్ని ఆనందోత్సవాలతో కుటుంబల మధ్య గడపాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేసే నేడు పదవీ విరమణ పొందిన సయ్యద్ సలీం సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సిద్దిపేట డిఐఈఓ, ప్రిన్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రవీందర్ రెడ్డి, మంచిర్యాల డి ఐ ఈ ఓ అంజయ్య, జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపళ్ళు కే రామచంద్ర రెడ్డి, సంజీవయ్య, రవీందర్ రెడ్డి, విశ్వ ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

---

## కాకతీయ హైస్కూల్లో న్యూ ఇయర్ వేడుకలు



**మంథని డిసెంబర్ 31( నినాదం):** మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో రైతు దినోత్సవం న్యూ ఇయర్ వేడుకలు మహా లక్ష్మి గార్డెన్స్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పడే కష్టాలు బాధలను పిల్లలకు తెలియ చెప్పాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తల్లిదండ్రులు పాము పడే బాధలు పిల్లలకు తెలియజెప్పాలని తమ పిల్లల్ని వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లి ప్రత్యక్ష అనుభవాలను కలిగించాలన్నారు. అంతరం మంథని మండల వ్యవసాయ అధికారి నవ్య హాజరై రైతు దేశానికి వెన్నుముకనీ రైతు లేనిదే మనకు ఆహారము లేదన్నారు. నేడు రైతు తన గురించి తాను గొప్పగా చెప్పుకోవచ్చు అని రైతులకు ప్రభుత్వము అండగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ముత్తారం మండల ఎంఈఓ హరిప్రసాద్ మాట్లాడుతూ రైతులు పడే బాధలను చాలా బాగా తెలియజేశారని అన్నారు. అదేవిధంగా జడ్పీ గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ స్టేట్ రిసోర్స్ పర్సన్ భరత్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ హై స్కూల్ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. రైతులు పడే బాధలు స్కిట్ రూపంలో చూపడం ద్వారా హాజరైనటువంటి వారందరూ కన్నీటి పర్యంతమయ్యారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తాము పడే బాధలు కష్టాలు పిల్లలకు తెలియ చెప్పాలని, తమ పిల్లలను వ్యవసాయ క్షేత్రాలకు తీసుకువెళ్లి ప్రత్యక్ష అనుభవాలను కలిగించాలని అన్నారు. అదేవిధంగా హాజరైనటువంటి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంథని మండల రిసోర్స్ పర్సన్ మల్లయ్య మాట్లాడుతూ రైతే రాజని రైతు లేనిదే ఆహారం లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి పావని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

## అరుదైన గౌరవం దక్కింది

**సుల్తానాబాద్, డిసెంబర్ 31(నినాదం):** 2026 జనవరి 26 రోజున నిర్వహించే జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి ప్ర త్యేక ఆహ్వానితులుగా మా దంపతులను ఆహ్వా నించడం అరుదైన గౌరవం దక్కిందని బి సంతోష్ సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకా ర మంత్రిత్వ శాఖసుల్తానాబాద్ సహకార సంఘం పనితీరును, అమలు చేస్తున్న కామన్ సర్వీస్ కేం ద్రాల నిర్వహణ,ఎరువుల విక్రయం, సరఫరా, జన ఔషధ కేంద్రాల స్థాపన, గిడ్డంగుల నిర్మాణం మొ దలగు వాటిని గుర్తించి 2026 జనవరి 26 జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనడానికి ప్రత్యేక ఆహ్వా నితులుగాసుల్తానాబాద్ సీఈవో బూరుగు సం తోష్ దంపతులను ఆహ్వానించారు.

## కార్పొరేషన్‌పై కాషాయ జెండా

# ఎగరేసి తీరుతాం

**కరీంనగర్, డిసెంబర్ 31(నినాదం)**

రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరేయడమే బీజేపీ ముందున్న లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. టిక్కెట్ల విషయంలో పైరవీలు, మొహమాటాలకు తావులేదని, సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం బీజేపీ టిక్కెట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం తనతోపాటు తన కుటుంబ సభ్యులకు ఫోన్లు కూడా చేయొద్దని, ఎవరైనా ఒత్తిడి తెస్తే వాళ్లకు వచ్చే టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. టిక్కెట్ ఆశించడంలో తప్పు లేదని, గెలవలేని పరిస్థితి ఉన్నప్పుడు అర్థం చేసుకుని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. టిక్కెట్లు రాకపోయినా పార్టీ పరంగా, నామినేటెడ్ పోస్టుల పరంగా వారికి న్యాయం చేస్తామన్నారు. ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మంది నామినేటెడ్ పోస్టులు దక్కేలా కృషి




చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా టిక్కెట్ల కోసం, ఇతరత్రా విషయాల్లో గొడవలకు దిగే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులను కోరారు. టిక్కెట్లు రాలేదనే కోపంతో పార్టీని వదిలివెళ్లాలనుకునే వారి రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, రాజకీయ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని సూచించారు. తనకు పార్టీ గెలుపు, పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. బ్లాక్ మెయిల్ కు బెదిరింపులకు బండి సంజయ్ లొంగే రకం కాదని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్‌లోని త్రిధా హోటల్లో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో 'మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం' నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ,ఎన్నికల్లో టిక్కెట్లు ఇప్పిస్తానని ఎవరైనా హామీ ఇచ్చినా నమ్మొద్దు. సర్వే ఆధారంగా గెలిచే అవకాశమున్న వాళ్లకు మాత్రమే టిక్కెట్లు వస్తాయి. పార్టీ నాయకత్వం మాత్రమే టిక్కెట్లు ఇస్తుంది. ఈ విషయంలో ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దు. కరీంనగర్ తోపాటు అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీకి మంచి వాతావరణం ఉంది. ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం. ఇతర మున్సిపాలిటీల పీఠాలను సైతం బీజేపీ గెలుచుకునేలా చేస్తాం. ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. బీజేపీ నాయకులు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే నాయకులు మాత్రం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి. టిక్కెట్లు రానివారికి పార్టీ, నామినేటెడ్ పదవుల్లో సర్దుబాటు చేస్తాం. ఆవేశంతో రాంగ్ స్టెప్ వేస్తే రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఎన్నికల సమయంలో గొడవలు పెట్టుకునే నేతలను ఉపేక్షించబోం. వెంటనే షోకాజ్ నోటీసు జారీ

### టిక్కెట్లు ఇప్పిస్తామని ఎవరు చెప్పినా నమ్మొద్దు

- మున్సిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే
- కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీలకు బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి బండి

చేస్తాం. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో పదేళ్లలో బీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు. కేంద్ర నిధులతోనే ఆయా మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరుగుతోంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమే. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం లేని బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీలన్నింటినీ బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిద్దాం. ఇదే విషయాన్ని మీరు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి. ఇంటింటికీ వెళ్లి బీజేపీకి ఓటేసేలా ప్రచారం చేయండి. మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు ఉన్నాయని వార్తలు వస్తున్నాయని, వెంటనే ఓటర్ల ముసాయిదా జాబితాను డివిజన్లు, వార్డుల వారీగా సేకరించి ఇంటింటికీ వెళ్లి పరిశీలించండి. బోగస్ ఓట్లు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయండి అన్నారు.




# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు

**రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పాలేరు డిసెంబర్ 31 ( నినాదం)**

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్త కు గుర్తింపు ఉంటుందని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నూతన సర్పంచ్లకు,వార్డు సభ్యులకు జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఘనంగా సన్మానించారు.అదే విధంగా వివిధ కారణాల వలన ఓడిన అభ్యర్థులను సైతం సన్మానించారు.మీరు అధైర్యపడొద్దని సూచించారు.మీకు అండగా శ్రీనన్న ఉన్నాడని గుర్తుంచుకోవాలన్నారు.పార్టీకి నష్టం చేసిన వారికి సరైన సమయంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కోనాయిగూడెం పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి కి గల కారణాల గురించి అడిగి తెలుసుకున్నారు.అభ్యర్థి తిగుళ్ల భవాని మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి,చైర్మన్ వెన్నపూసల సీతారాములు,శాఖమూరి రమేష్,కోడాలి గోవిందరావు,బచ్చలకూరి నాగరాజు,కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ,కొమ్మినేని విజయ్ బాబు,చెరుకుపల్లి రాజేష్,పాకనాటి సంగీత, మందడి నాగశ్రీను,వుల్లోజి ప్రభుదాసు,తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి పాఠశాలలో మోటివేషన్ సదస్సు





**గోదావరిఖని, డిసెంబర్ 31 (నినాదం):**

మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రేరణాత్మక అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని ఎన్‌సీఈఆర్‌టీ, రాష్ట్రస్థాయి నిపుణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రజ్ఞా వికాస్ గౌరవాధ్యక్షులు డాక్టర్ యాదగిరి శేఖరరావు హాజరై విద్యార్థుల్లో చదువుపై ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, పరీక్షల పట్ల ఉన్న భయాన్ని దూరం చేసుకోవడం, లక్ష్యసాధనకు అవసరమైన మార్గదర్శక సూత్రాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ పి. మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం హర్షణీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.



## అందరి జీవితాల్లో ఓ భాగం..

# నువ్వు నాకు నచ్చావ్

**ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్**

''కొన్ని సినిమాలు డబ్బులు... మరికొన్ని సినిమాలు పేరునీ తీసుకొస్తాయి. గౌరవం మాత్రం చాలా కొన్ని సినిమాలే తీసుకొస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్' అలాంటి ఓ ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చిన సినిమా'' అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన రచయితగా, విజయ్ భాస్కర్.కె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మాత. ఈ చిత్రం జనవరి 1న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకల ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ ''ఈ సినిమా విడుదలై పాతికేళ్లయింది. ఇప్పటికీ 'నువ్వు నాకు నచ్చావ్' నిర్మాత అంటే నన్ను చూసే విధానం వేరుగా ఉంటుంది. ఈ సినిమా రూపొందడానికీ, ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం వెంకటేశ్. నటుడిగా ఎంతో అద్భుతంగా చేశారు. ఇతర నటులు, దర్శకుడు విజయ్‌భాస్కర్, రచయిత త్రివిక్రమ్, సంగీత దర్శకుడు కోటి... ప్రతి ఒక్కరి అత్యుత్తమ పనితీరు ఇందులో కనిపిస్తుంది. అందుకే ఈ సినిమా ఇప్పటికీ అలా నిలిచిపోయింది. ఇప్పటిలా అప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇతరత్రా దేశాల్లో విడుదల చేయలేదు. ఇప్పుడు మాత్రం అన్ని ప్రాంతాల్లోని ప్రేక్షకులూ చూసి ఆస్వాదించేలా భారీ స్థాయిలో విడుదలకు సిద్ధం చేశాం'' అన్నారు.



త్రివిక్రమ్ మాట్లాడుతూ ''ఈ సినిమా క్రెడిట్ అంతా కథానాయకుడు వెంకటేశ్‌కే దక్కుతుంది. కథ చెప్పిన వెంటనే ఆయన చేస్తానని ముందుకొచ్చారు. అందరి జీవితాల్లో భాగమైన ఓ సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులంతా కలిసి ఓటీటీ, టీవీ మాధ్యమాల్లో చూశారు. సామూహిక అనుభవం కోసం అందరూ కలిసి మరోసారి థియేటర్లలో చూస్తారు'' అన్నారు.

## తెలుగు సినిమాల సౌండ్

# ప్రపంచవ్యాప్తంగా వినిపించాలి

**- నవీన్ పొలిశెట్టి**

'వరుసగా మూడు విజయాలు అందుకున్న తర్వాత అదే ఉత్సాహంలో మీ ముందుకు మరో అదిరిపోయే సినిమాని తీసుకొద్దాం అనుకున్నాను. కానీ, 2024లో జరిగిన ఒక యాక్సిడెంట్ జరగడం వల్ల నేను షూటింగ్ కి దూరమయ్యాను. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. అయితే అదే సమయంలో మా బృందంతో కలిసి ఈ 'అనగనగా ఒక రాజు' కథ రాసుకోవడం జరిగింది. మీ అందరి ప్రేమతోనే మేము ఈ సినిమా షూటింగ్ ని సరదాగా ఆరు నెలల్లో పూర్తి చేయగలిగాం. జనవరి 14న విడుదలవుతున్న 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని మీరు కుటుంబంతో కలిసి చూసి ఆనందిస్తారని మేము ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం' అన్నారు యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.జనవరి 14న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లో 'రాజు గారి పెళ్లి రిసెప్షన్ వేడుక'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. నేను ప్రేక్షకుల నుంచి వచ్చిన వాడినే. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలైతే థియేటర్ కి వెళ్ళి చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు, నా సినిమా విడుదలవుతుండటం సంతోషంగా ఉంది. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. మీ అందరి వల్లే ఇంతటి వినోదంతో నిండిన ఈ చిత్రాన్ని సంక్రాంతి పండుగకు తీసుకొస్తున్నాం. తెలుగు సినిమాల సౌండ్ ప్రపంచవ్యాప్తంగా వినిపించాలని కోరుకుంటున్నాను' అన్నారు.



NINADAM CINEMA



# హైప్ పెంచుతోన్న పురుష పోస్టర్



టైటిల్‌తోనే ప్రేక్షకుల అటెన్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటున్న చిత్రం పురుష ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనుక ఓ ఆడది ఉంటుంది.. అంటూ పవన్ కళ్యాణ్ ఈ సినిమాతో హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు . వీరు వులవల డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రం నుంచి ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనుక ఓ ఆడది ఉంటుంది. స్వేచ్ఛ కోసం భర్త చేసే అలుపెరుగని పోరాటం.. అంటూ ఇప్పటికే రిలీజ్ చేసిన లుక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా హీరోయిన్ లుక్ విడుదల చేశారు మేకర్స్. బాక్సింగ్ గ్లౌస్ మధ్య సప్తగిరి నలిగిపోతున్నట్టు ఉన్నతాజా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. పాపం అల్లాడిపోతున్నాడమ్మా బిడ్డ అంటూ విడుదల చేసిన ఈ పోస్టర్ పురు చిత్రంపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే షేర్ చేసిన పోస్టర్లలో పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ డిఫరెంట్ అవతారాల్లో కనిపిస్తున్నారు. బ్రహ్మచారి భర్త కావాలని నిర్ణయించుకున్న తర్వాత జీవితం యుద్ధ భూమిగా మారుతుంది.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లలో పవన్ కల్యాణ్ యుద్ధ వీరుడి గెటప్‌లో కనిపిస్తుంటే.. కసిరెడ్డి కసిరెడ్డి రాజ్‌కుమార్ స్పైడర్ మ్యాన్‌గా, సప్తగిరి దేవదూతను తలపించే గెటప్‌లో కనిపిస్తున్నారు. ఒకరి డ్రెస్‌పై ఎగిరి పక్షి బొమ్మ కనిపిస్తుంటే.. మరొకరి చాతిపై లవ్ సింబర్.. ఇంకొకరిపై కత్తెర సింబల్ కనిపిస్తున్నాయి. మొత్తానికి బ్రహ్మచారి భర్తగా మారిన తర్వాత కదనరంగంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయనే నేపథ్యంలో ఫన్నీ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు హింట్ ఇచ్చేస్తున్నాయి.ఈ చిత్రాన్ని బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బత్తుల కోటేశ్వర రావు నిర్మిస్తున్నారు. కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న వస్తోన్న ఈ మూవీలో వెన్నెల కిశోర్, వీటీవీ గణేశ్, అనంత్ శ్రీరామ్, రాజీవ్ కనకాల, పమ్మి సాయి, మిర్చి కిరణ్, గబిరాక్, అనైరా గుప్తా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# టాక్సిక్‌లో ఆకట్టుకుంటోన్న నయనతార లుక్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో నయనతార లుక్‌ను టీమ్ రిలీజ్ చేసింది. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకొని పవర్‌ఫుల్ లుక్స్‌తో నయన్ కనిపించారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లు ఉన్నట్లు మొదటి నుంచి వార్తలు వస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ చిత్రబృందం ముగ్గురు హీరోయిన్ల లుక్‌లను వరుసగా విడుదల చేసింది. కియారా అడ్వాణీ నదియా పాత్రలో కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787